17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం | 31 డిసెంబరు 2023 | పేజీలు 13

నేడు ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి

## అభినందన సభ..



**రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం పురపాలక సంఘంలో చాలా సంవత్సరాలుగా చిన్నపాటి వర్షాలకు ముంపునకు గురవుతున్న ప్రాంతాలలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు శాశ్వత మురుకి కాలువల పరిష్కారమునకు రూ.20.00 కోట్లు ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయించిన, శాసనస భ్యులు ప్రభుత్వ విప్ కాపు రామ చంద్రా రెడ్డికు నేడు ఉదయం 11:00 గంటలకు మునిసిపల్ కార్యాలయంలో "ప్రత్యేక అభినం దన" సభ ఏర్పాటు చేశారు. కావున చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్స్, వార్డు మెంబర్లు, కొ-ఆప్షన్ మెంబర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు గృహ సారథులు తప్పకుండ అభినందన సభ కార్యక్రమమునకు హాజరు కావాలని కోరారు.

# ధర్మవరం టికెట్‌పై ప్రతిష్టంభన తొలగేదెన్నడో?

- అయోమయానికి గురి చేస్తున్న నేతల రాజకీయం..
- ఏ నలుగురు కలిసినా అదే చర్చ..
- ఎవరికి వారు ధీమాలో పరిటాల, గోనుగుంట్ల..





**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం అంటేనే పట్టు పరిశ్రమకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంది. అంతే స్థాయిలో ఇక్కడ ఫ్యాక్షన్ రాజకీయాలకు కొదవలేదు. ఎంతోమంది ఫ్యాక్షన్ రాజకీయాలకు బలైపోయిన వారు లేకపోలేదు. గత పది సంవత్సరాలుగా ఫ్యాక్షన్ కు దూరంగా ప్రశాంత జీవనానికి ఇక్కడ వాసులు అలవాటు పడ్డారు. అయితే నివురు గప్పిన నిప్పులా ఫ్యాక్షన్ ఎప్పుడు బయట పడుతుందో చెప్పలేని పరిస్థితి కూడా ఇక్కడ లేకపోలేదు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆయా పార్టీల అభ్యర్థుల ఎంపిక తీవ్ర అయోమయానికి గురిచేస్తోంది. ఇక్కడ బీసీ ఓట్లు అందులో చేనేతలు అధిక సంఖ్యలో ఉన్నా శాసించేది మాత్రం అగ్రవర్ణాలే. వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికలలో కూడా ప్రధాన టిడిపి, వైసిపిల నుండి టికెట్ ఎవరికి ఇచ్చినా అగ్రవర్ణాల నుంచే అభ్యర్థులను ఎంపిక చేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ప్రధాన కారణం ఉమ్మడి అనంత జిల్లాలో తాడిపత్రి, ధర్మవరం నియోజకవర్గంలో ఫ్యాక్షన్ రాజకీయాలు పెంచి పోషించడం వల్ల అందుకు వీటిని నిలబడే వ్యక్తులను ఆయా ప్రధాన పార్టీలు ఎంపిక చేస్తుండటం వల్ల అదే ఆనవాయితీ ఇప్పుడు వస్తోంది. సార్వత్ర ఎన్నికలు కేవలం 3 నెలల వ్యవధి కూడా లేకపోయినా అభ్యర్థుల ఎంపికపై ప్రతిస్తంభన నెలకొనడంతో ప్రజానీకంలో తీవ్ర అయోమయానికి తెర లేపుతోంది. వైసిపి ధర్మవరం అభ్యర్థిగా కేతిరెడ్డి వెంకటరమణరెడ్డిని దాదాపు ఖరారు చేసింది. పార్టీలో మాత్రం అభ్యర్థి ఎంపికలు క్యాడర్ను తికమకకు గురిచేస్తోంది. తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన తర్వాత ధర్మవరం నియోజకవర్గానికి పరిటాల కుటుంబం అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు బాధ్యతలు తీసుకున్నారు. 2019 ఎన్నికల తర్వాత బిజెపిలో చేరిన గోనుగుంట్ల సూర్యనారాయణ తిరిగి టిడిపికి రావడానికి ప్రయత్నించడమే కాకుండా టికెట్ కోసం తమ వంతు ప్రయత్నిస్తుండడంతో టిడిపి టికెట్ కేటాయింపు చర్చనీయాంశంగా మారింది.

**టిడిపి టికెట్ నాదంటే కాదు.. కాదు నాదంటూ...**

ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టికెట్ విషయంలో అటు క్యాడర్ను ఇటు నియోజకవర్గ ప్రజానీకాన్ని అయోమయానికి గురిచేస్తోంది. టిడిపి టికెట్ విషయంలో పరిటాల శ్రీరామ్, గోనుగుంట్ల సూర్యనారాయణ మధ్య తీవ్ర పోటీ రావడమే. టికెట్టు నాకే కేటాయించారంటూ పరిటాల శ్రీరామ్, కాదు.. కాదు నాకే వస్తుంది.. సందేహం లేదంటూ గోనుగుంట్ల సూర్యనారాయణ తమ అనుచరుల వద్ద పేర్కొంటున్నారు. టిడిపి అభిమానుల్లో తీవ్ర గందరగోళానికి దారితీస్తోంది. అయితే పరిటాల, గోనుగుంట్ల కుటుంబాల మధ్య రాజకీయ విభేదాలు తీవ్రస్థాయిలో ఉండడంతో వారిలో ఎవరికి టికెట్ వస్తుందో ఎవరికి రాదో తాము ఏ వైపు వెళ్తే అవతలి వైపు నుంచి ఎటువంటి ఇబ్బందులు తలెత్తుతాయో నన్న ఆందోళన టిడిపి శ్రేణుల్లో నెలకొంది.

**ఇబ్బందులకు కారణం నాటి పొరపాట్లేనా?**

2014లో తెలుగుదేశం పార్టీ తరపున గోనుగుంట్ల సూర్యనారాయణ భారీ మెజార్టీతో గెలిచి తమ సత్తాను చాటారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి కూడా రావడంతో భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రాజకీయాలకు అతీతంగా

మిగతా 2లో

## పకడ్బందీగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు జరగాలి

- జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు
- సమస్యలు పరిష్కరించడానికి 24/7 పోలీసులు విధులు..
- జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో అంబేద్కర్ భవన నిర్మాణానికి అర ఎకరా స్థల సేకరణ త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశిం చారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాధ వరెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ భరత్ , డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబం దించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు పరిహారం అందించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ చట్టంపై ఆయా వర్గాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ మెంబర్ల కు సూచించారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం అర ఎకరా స్థలాన్ని సేకరించి, భవన నిర్మాణం పనులకు కమిటీ మెంబర్లు ఆధ్వర్యంలో ప్రణాళికలకు సిద్ధం చేయాలని, నా ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సిఫార్సులు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఎస్సీ ఎస్టీ గ్రామంలోనూ స్మశాన వాటిక ఉండేలా చూడాలని, స్మశాన వాటికల కోసం అవసరమైన భూమిని గుర్తించాలన్నారు. వారం రోజుల లోపల పక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారుల ను ఆదేశించారు. ప్రతి నెలా ఆయా మండలాల పరిధిలో ఒక గ్రామంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ఆయా సమావేశాల తేదీ వివరాలకు సంబంధించిన జాబితాను మానిట రింగ్ కమిటీ మెంబర్లకు

మిగతా 2లో

నేరాల నియంత్రణలో

## పోలీసుల సమర్ధత..

- ప్రజలకు మెరుగైన సేవలు...
- సమర్థవంతంగా జిల్లా పోలీసుల విధులు...
- పక్కాగా శాంతి భద్రతల పరిరక్షణ... నేరాల నియంత్రణ
- సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం... దేశ సరిహద్దుల్లో అనంత పోలీసుల మార్క్
- పోలీసుల పని తీరును మీడియాకు వివరించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** దేహ సంబంధిత నేరాలు 2022 సంవత్సరంలో హత్యలు, హత్యాయత్నాలు, రైటింగ్, కిడ్నాప్, హర్ట్ కేసులు కలిపి 1062 నమోదు కాగా.... 2023 లో 915 మాత్రమే జరిగాయి. ఇందులో హత్యలు 19 శాతం, హత్యాయత్నాలు 19 శాతం, రైటింగ్స్ 61 శాతం, కిడ్నాప్ లు 26 శాతం, హర్ట్ కేసులు 11 శాతం తగ్గాయి. సమిష్టి కృషితో యు.ఐ ( అండర్ ఇన్వెస్టిగేషన్ ) కేసుల పెండెన్సీ తగ్గింపు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. శనివారం

మిగతా 2లో



# అంగన్వాడీలకు టిడిపి అండగా ఉంటుంది : బండారు శ్రావణి శ్రీ

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు అంగన్



వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాల యందు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ గారు పాల్గొని, మద్దత్తు గా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ గారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 19 రోజుల నుండి అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మె పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు చీమకుట్టినట్లు కూడా లేదని తెలిపారు. కేవలం వచ్చే ఎన్నికలలో గెలుపు కోసం తాడేపల్లి ప్యాలెస్ లో కుట్రలు కుతంత్రాలు పన్నుతూ, పరిపాలనను గాలికి వదిలేశారని ఆరోపించారు. అక్కా, చెల్లెమ్మలు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మీదకు వచ్చి న్యాయమైన కోరికలు తీర్చాలని సమ్మె చేస్తుంటే పట్టించుకోకపోవడం చాలా దారుణం అన్నారు. 2019 ఎన్నికలప్పుడు అక్కా చెల్లెమ్మలకు మాట ఇచ్చి జీతాలు పెంచకపోవడం సమంజసం కాదని శ్రావణిశ్రీ గారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శ్రావణిశ్రీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా నాగరాజు గుత్తా హరి సామల మధు రాయుడు నాయకులు కార్యకర్తలు యువత తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలందరి పార్టీ ఆవిర్భావం..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ధన రాజకీయాలకు వ్యతిరేకంగా నిరుపేదలు సైతం ఎన్నికల్లో పోటీ చేసే విధంగా ప్రజలందరి పార్టీ శనివారం అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఆవిర్భావ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాట వెంకట సుబ్బన్న ఈ సందర్భంగా పార్టీ జెండాను, లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బన్న మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో ఎన్నికలు డబ్బు చుట్టూ తిరుగుతున్నాయని, ఎమ్మెల్యే టికెట్ కావాలంటే ఎన్ని కోట్లు ఇస్తావు అని రాజకీయ పార్టీల నేతలు అడుగుతున్నారన్నారు. ఈ పరిస్థితులలో ప్రజలకు అందుబాటులో ఉండే సామాన్యులను ఎన్నికల్లో ఎన్నుకునేలా మా పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ప్రజలందరి పార్టీ రాష్ట్రంలో 175 స్థానాల్లో, 25 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను పోటీలో నిలుపుతామని తెలిపారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలకు టికెట్ల కేటాయింపులో సామాజిక న్యాయం చేస్తామని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నుండి గడియారం మల్లికార్జున శర్మ పోటీ చేస్తారని, శింగనమల నియోజకవర్గం నుంచి యటా వెంకట సుబ్బన్న, రాయదుర్గం నియోజకవర్గం నుంచి వద్దే కేశవయ్య, గుంతకల్లు నియోజవర్గం నుంచి గండికోట సుదర్శన శర్మ పోటీ చేస్తారని ప్రకటించారు.



# సాయి విజ్ఞాన్ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని మూడవ రోజులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు సీ. కరుణాకర్, ఎంపీ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. లావణ్య రామ్ విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేసి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలందరితోను తమ డైరీలలో రేసులేషన్ రాయించి, విద్యార్థులలో ఉన్న చెడు అలవాట్లను తొలగి నూతన సంవత్సరంలో నూతనంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు సిబ్బందికి కేకులు, పంచిపెట్టారు.




# రాష్ట్ర కార్యవర్గంలో డాక్టర్ రమణ నాయక్‌కు చోటు

శింగనమల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్( పర్యవేక్షణ నా అధికారి) , జనరల్ సర్జన్ డాక్టర్ రమణ నాయక్ కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర జనరల్ కౌన్సిల్ మెంబర్ గా ఎంపికయ్యారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల నూతన రాష్ట్ర కార్యవర్గ కమిటీ గుంటూరు లోని ప్రభుత్వ వైద్యశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి వైద్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఉమ్మడి జిల్లాలైన అనంతపురం. సత్యసాయి జిల్లాల నుంచి డాక్టర్ రమణ నాయక్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ మెంబర్ గా ఎంపికయ్యారు ఈ సందర్భంగా వైద్యులు పుష్పగుచ్చాలి ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైద్యులందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత పది సంవత్సరాల నుంచి జిల్లా కమిటీలో పనిచేస్తూ రాష్ట్ర స్థాయి కమిటీ ఎంపీ కావడం సంతోషక రమన్నారు.




# పకడ్బందీగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు జరగాలి

మొదటి పేజీ తరువాయి

తెలియజేయవలసిన బాధ్యత ఆర్డీవోలు,తాసిల్దారుల పైన ఉన్నదన్నారు. సమావేశం దృష్టికి వచ్చిన ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేపడుతోందన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని తెలిపారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. జనవరి రెండో తేదీన ధర్మవరం ఆర్డీవో ఆధ్వర్యంలో సికేపల్లి మండలంలోని బసంపల్లి గ్రామం నందు దళితుల స్మశాన స్థలాన్ని సమస్య పరిష్కరించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముదిగుబ్బ మండలంలోని జెకె పల్లి తండా ప్రజలకు సిసి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి ప్రతి ఒక్క కేసును స్టడీ చేసుకోవాలని తెలిపారు.ఎస్సీ, ఎస్టీల 100 కేసులకు సంబంధించిన ఎస్సీ బాధితులకు నష్ట పరిహారం అందజేయడం జరిగిందని తెలిపారు. మలక వేముల ఎస్సీ, ఎస్టి భూ సమస్యలపై త్వరలో జాయింట్ కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని కమిటీ మెంబర్లకు జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరంజిల్లా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీల ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి 24/7 పోలీస్ శాఖ విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎస్సీ ఎస్టీల సమస్యలపై నిరంతరం పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. పిసిఆర్ అండ్ పిఓఏ యాక్ట్ కచ్చితంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో స్మశాన వాటికలు లేని గ్రామాల్లో స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, ఆర్డీఓలు భాగ్యరేఖ, వంశీకృష్ణ, సురేష్ రెడ్డి,ఎస్డిపిఓల వాసుదేవన్, శ్రీలత, వరప్రసాద్, శ్రీనివాసులు, డి.ఎస్.పి పెనుగొండ హుస్సేన్ పీరా, డిఆర్డిఏ పీడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం టికెట్‌పై ప్రతిష్టంభన తొలగేదెన్నడో?

మొదటి పేజీ తరువాయి

ఫ్యాక్షని పూర్తిగా తుద ముట్టించి చిన్నపాటి ఘర్షణలు కూడా తలెత్తకుండా తనదైన శైలిలో కృషి చేశారంటూ ఇప్పటికి ధర్మవరం వాసులు పేర్కొంటున్నారు. అయితే 2019 ఎన్నికలలో జగన్ గాలిలో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోవడమే కాకుండా ధర్మవరంలో గోనుగుంట్ల సూర్యనారాయణ ఓటమి చెందారు. అనంతరం జరిగిన పరిణామాలలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ధర్మవరానికి నాయకత్వం లేకపోవడంతో పరిటాల కుటుంబాన్ని ధర్మవరం ఇన్చార్జి బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. అప్పటినుంచి పరిటాల కుటుంబం లోని పరిటాల సునీత ఆయన తనయుడు పరిటాల శ్రీరామ్ రాప్తాడు తోపాటు, ధర్మవరం నియోజకవర్గాల టిడిపి నాయకులు కార్యకర్తలకు అండగా నిలిచారు. స్థానిక ఎన్నికలు కూడా పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 2019 నుంచి ఇప్పటివరకు పరిటాల శ్రీరామ్ నియోజకవర్గ కార్యకర్తలకు వెన్నంటి ఉంటూ తమ వంతు కృషి చేస్తూ వస్తున్నారు. అయితే బిజెపిలో చేరిన గోనుగుంట్ల సూర్యనారాయణ తిరిగి టిడిపి లోకి చేరి టికెట్ దక్కించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చర్చలు జరిగాయని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ధర్మవరం నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచేది కూడా నేనే అంటూ గోనుగుంట్ల సూర్యనారాయణ తన అనుచరుల వద్ద ధీమా వ్యక్తం చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. కాగా పార్టీ ఓడి కష్టకాలంలో నాయకులకు అండగా ఉండాల్సింది పోయి పార్టీ నుంచి బయటికి వెళ్లి మరో పార్టీలో చేరిన వ్యక్తికి టికెట్ ఇచ్చే పరిస్థితి లేదంటూ పరిటాల అనుచర వర్గం పేర్కొంటుంది. టిడిపి అధినేత సూచన మేరకే పరిటాల కుటుంబం ధర్మవరం బాధ్యతలు తీసుకొని కార్యకర్తలకు అండగా నిలిచిందని ఇలాంటి తరుణంలో పరిటాల కుటుంబానికి టికెట్ కేటాయిస్తారని ఇందులో ఎటువంటి సందేహం లేదంటూ అనుచరులు మాత్రం ఘంటాపతంగా చెబుతున్నారు. కష్టకాలంలో పార్టీ వీడిన వారు మళ్లీ అటువంటి పరిస్థితి వస్తే వెళ్ళిపోరని గ్యారెంటీ ఏమిటంటే పరిటాల వర్గం వాదిస్తోంది. చంద్రబాబు పూర్తిగా భరోసా ఇవ్వడం వల్లే పరిటాల కుటుంబం ధర్మవరంలో కార్యకలాపాలు చేపడుతోందని అందులో ఎటువంటి సందేహం లేదంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. గోనుగుంట్ల వర్గం నుంచి మరో వాదన లేకపోలేదు. రాష్ట్రంలో ఒక కుటుంబానికి ఒకటే టికెట్ అన్న పాలసీతోపాటు వైసీపీని ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు గోనుగుంట్ల సూర్యనారాయణకు ఒకరికే ఉన్నాయంటూ ఆయన అనుచర వర్గం పేర్కొంటుంది. ఏది ఎట్టైనా తమ నాయకునికే తిరిగి టికెట్ వస్తుందని ఇందులో ఎలాంటి సంకోచం లేదని గోనుగుంట్ల వర్గం పేర్కొంటున్నది.

### టిడిపి అభ్యర్థి ఎంపిక ఆది నుంచి ఆలస్యమే...

ధర్మవరం రాజకీయాలకు ప్రత్యేకత ఉంది. ఇక్కడ టిడిపియేతర రాజకీయ పార్టీలు అభ్యర్థులను ముందుగా ప్రకటించినా తెలుగుదేశం పార్టీ మాత్రం అందుకు విరుద్ధమైన పాలసీని కొనసాగిస్తూ వస్తోంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో గరుడమ్మ గారి నాగిరెడ్డిని ముందుగా ప్రకటించినప్పటికీ తర్వాత కాలంలో అభ్యర్థుల ఎంపికలు నాన్చుడు ధోరణి వ్యవహరిస్తూ వస్తోంది. గుత్తా వెంకట నాయుడు, గోనుగుంట్లవిజయ్ కుమార్, గోనుగుంట్ల జయమ్మ, ఎంపిక చివరి నిమిషంలో జరగ్గా, 2009లో టిడిపి టికెట్ ఎవరికివ్వాలో తేల్చుకోలేక సిపిఐ అలయన్స్ కు కేటాయించాల్సిన పరిస్థితి వచ్చింది. ఈసారైనా ముందుగా కేటాయిస్తారో లేదా నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తారా? అన్న సంశయంధర్మవరం నియోజకవర్గ వర్గ ప్రజల్లో ఏర్పడింది.

# నేరాల నియంత్రణలో పోలీసుల సమర్థత..

మొదటి పేజీ తరువాయి

స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. కేసుల దర్యాప్తు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమిష్టిగా కృషి చేయడం వల్ల యు.ఐ కేసుల పెండెన్సీ 32 శాతం తగ్గించగలిగారు. గత సంవత్సరం 5,895 యు.ఐ కేసులు ఉండగా వీటిలో 1901 తగ్గించారు. మున్ముందు ఇంకా తగ్గించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రాపర్టీ క్రైం 15 శాతం తగ్గింపు : గత ఏడాది డెకాయిటీ, రాబరీ, పగలు మరియు రాత్రి దొంగతనాలు, సాధారణ దొంగతనాలు కలిపి జిల్లాలో 577 కేసులు నమోదు కాగా 491 నేరాలు జరిగాయి. 15 శాతం తగ్గాయన్నారు. ప్రజల పోగొట్టుకున్న సొమ్ము రికవరీలోను జవాబుదారీతనం పెరిగిందన్నారు. 2022 లో జరిగిన చోరీ సొత్తులో రూ.3,71,89,003/- రికవరీ చేయగా ఈ ఏడాది రూ. 7,00,45,618/- రికవరీ చేసి జవాబుదారీగా ప్రజలకు అప్పగించారు. సిసిఎస్ టీం బాగా పని చేసింది. గుంతకల్లులో జరిగిన చోరీలో మహారాష్ట్రకు వెళ్లి కీలకమైన గ్యాంగును అరెస్టు చేశారు. రాప్తాడు, గార్లదిన్నె పోలీసు స్టేషన్ల పరిధిలో వేర్వేరుగా జరిగిన రెండు డెకాయిట్లలో రూ. కోట్లలో రికవరీ చేసి నిందితులందర్నీ అరెస్టు చేశామన్నారు. ఫోక్సో కేసులు 3 శాతం తగ్గింపు : మహిళలకు సంబంధించిన నేరాలు స్వల్పంగా పెరిగినా ఫోక్సో కేసులు మాత్రం 3 శాతం తగ్గాయి. మహిళా సంబంధిత నేరాలు స్వల్పంగా పెరగడానికి తక్షణమే స్పందించి కేసులు కడుతున్నారు. వరకట్న వేధింపులు, గృహహింస కేసులు ఈ ఏడాది 43 శాతం పెరగడం కూడా కారణమే. ఎస్సీ ఎస్టీల నేరాలు, ఫోక్సో కేసులు కలిపి గత ఏడాది 119 నమోదు కాగా ఈ ఏడాది 123 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. గత ఏడాదితో పోల్చితే రోడ్డు ప్రమాదాలు 2 శాతం తగ్గుదల : ఫ్యాటల్ మరియు నాన్ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదాలు గత ఏడాది 540 జరుగుగా ఈ ఏడాది 529 చోటు చేసుకున్నాయన్నారు. వైట్ కాలర్ నేరాలు 28 శాతం తగ్గేలా చర్యలు: చీటింగ్ లు,క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ , ఫేక్ కరెన్సీ,సైబర్ నేరాలు 2022 లో497 కేసులు జరుగగా 2023 లో 360 కేసులు నమోదయ్యాయి. వీటిల్లో చీటింగ్ కేసులు,సైబర్ నేరాలు బాగా తగ్గాయి. ఫేక్ కరెన్సీ కేసులు రిపోర్టు కాలేదన్నారు.



# వ్యవసాయ మోటార్లకు పెట్టిన మీటర్లు పీకేసిన రైతులు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం గొల్లలదొడ్డి గ్రామంలో వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించారని తెలిసిన వెంటనే రైతు సంఘం సిపిఎం నాయకులు గ్రామానికి వెళ్లి మీటర్లు బిగించిన పోలాలు పరిశీలించారు. రైతు సంఘం సిపిఎం నాయకులు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు శ్రీనివాసులు, రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, గుంతకల్లు రైతుసంఘం మండల కార్యదర్శి దాసరి శ్రీనావాసులు, రైతుసంఘం నాయకులు రామునాయక్ గ్రామంలో పర్యటించి రైతులకు వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల ద్వారా జరిగే నష్టాన్ని రైతులకు వివరించారు. రైతులు ఉచిత విద్యుత్తు కావాలని వ్యవసాయం పంపుసెట్లకు మీటర్లు బిగింపు ఆపాలని పెట్టిన మీటర్లను పీకే ఏస్తామని చెప్పి వ్యవసాయ పంపుసెట్ల కాంట్రాక్టర్లకు ఫోన్ ద్వారా తెలియజేసి మీటర్లను తీసుకుపొమ్మని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగింపు 11 రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించిన మన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉరితాళ్లుగా మారే మీటర్లను బిగించడం రైతులకు తీవ్ర అన్యాయం చేయడమేఅవుతుందన్నారు. ఇప్పటికే రైతులు కష్టపడిపండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జిల్లాలో వర్షాధారం కింద పంటలు పండక రైతుల అప్పులు చేసి బోర్లు వేసి పంటలు సాగు చేసుకుంటున్నారు. రైతులపై విద్యుత్ భారంపడితే రైతులు పోరాడి సాధించుకున్న ఉచిత విద్యుత్ ద్వారా పంటలు సాగు చేసుకుంటున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రైతులను వ్యవసాయం నుంచి దూరం చేయడం దుర్మార్గమని రైతులందరూ ఐక్యంగా వ్యవసాయ మీటర్లకు మీటర్లు బిగించడం అడ్డుకోవాలని తెలిపారు

## మాదకద్రవ్యాల సరఫరాను అరికట్టండి

**- మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి అనిల్ కుమార్ గౌడ్, రామన్న చౌదరి, సప్లయర్ హనుమంతు, కేసప్ప, జింకల జగన్నాథ్, తలారి మస్తానప్ప, ప్రతాప్ నాయుడు, తదితర టిడిపి నాయకులతో టీడీపీ కలిసి రాష్ట్రంలో మరియు గుంతకల్లు నియోజకవర్గంలో మాదక ద్రవ్యాల సరఫరా అరికట్టాలని గుంతకల్లు పట్టణం 2వ పోలీస్ స్టేషన్ నందు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ గత టిడిపి హయాంలో గుట్కా, విమాల్ పాన్ మసాలా ఇతర ద్రవ్యాలను రద్దు చేయడం జరిగింది. కానీ ఈ వైసిపి నాయకులు ఈ వ్యాపారం చేస్తూ సరఫరా చేసి యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు గమనించి వీటిని వెంటనే అరికట్టాలని గుంతకల్లు పట్టణంలోని రెండో పోలీస్ స్టేషన్ పోలీస్ శాఖ వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ



**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉండి సమస్యలు తీర్చడానికి నిరంతరం ఏదో ఒక కార్యక్రమం చేపట్టడం తెలుసు. అందులో భాగంగానే బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రతి నియోజకవర్గ ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మీ ఇంటి భవిష్యత్తు బాగుంటుందని ప్రతి గ్రామం తిరగాలని ఉద్దేశంతోనే బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేందర్ గౌడ్, జనసేన పార్టీ నాయకులు పామిడి మండలం రామరాజు పల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ, 2024లో అధికారంలోకి, వచ్చిన వెంటనే పోనీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంవత్సరానికి మూడు సిలిండర్లు, విద్యార్థుల కోసం నిరుద్యోగ భృతి, రైతన్న కోసం సంవత్సరానికి 20 వేల రూపాయలు ఇస్తానని ముందే చెప్పిన అపిర భగీరథుడు చానిక్యుడు నిరంతరం ప్రజల కోసం పోరాడే నిరంతర శ్రామికుడు మాజీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లో ఉన్న యువకులు క్రీడా స్ఫూర్తిని వెలికి తీయాలన్నా దృఢ సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమమే ఆడుదాం ఆంధ్ర అని చిలమ త్తూరు మండల అధ్యక్షులు పురుషోత్తమరెడ్డి అన్నారు. శనివారం చిలుమత్తూరు మండలం చాగలేరు పంచాయతీ నందు జరిగిన ఆడదామాంధ్రలో భాగంగా పురుషోత్తమ రెడ్డి పాల్గొని క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించడం జరిగింది. ముందుగా జాతీయ గీతాలాపన తర్వాత క్రికెట్ టీం సభ్యులను పరిచయం చేసుకున్నారు. అలాగే టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, సర్పంచ్ శంకర్ రెడ్డి స్థానిక వైయస్సార్ సిపి నాయకులు లక్ష్మీపతి రెడ్డి, సుబ్బిరెడ్డి వేణు రెడ్డి నేసే అశోక్, సత్తి, నరేష్ సాయి శివారెడ్డి, కులశేఖర్ రెడ్డి, రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, రాఘవేంద్రరెడ్డి రెడ్డి, శివారెడ్డి నయుముల్లా, శ్రీనాథ్, జెసిఎస్ కన్వీనర్ శంకర్ రెడ్డి, యోగేందరరెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ అశోక్ రెడ్డి, శేషు రెడ్డి, హరీష్, శ్రీనివాసులు, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ గోశాలకు గడ్డి అందజేత



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** అనంతపురంలో గల ఇస్కాన్ దేవాలయము గోశాలకు తన సొంత ఖర్చులతో కనేకల్ నుండి అంతపురం గోశాలకు ట్రాక్టర్ వరిగడ్డిని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర క్రాకర్స్ యజమాని కటిక ఉదయ్ కుమార్ పంపించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కనేకల్ మండలం అంటేనే వరి పండించడంలో అగ్రస్థానంలో ఉంది కానీ జిల్లాలో కూడేరు గోశాలయితేనేమి, కసాపురం గోశాలయితేనేమి కనేకల్ అయ్యప్ప స్వామి దేవాలయం గోశాలయితేనేమి ఇతర గోశాలలో గోవులకు గడ్డి లేకుండా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇస్కాన్ టెంపుల్ వారు అడగడంతో సొంత ఖర్చులతో టెంపుల్ కి తరలించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని గోశాలలకు గడ్డి అందించేలా ఆ దేవుడు అవకాశం ఇవ్వాలన్నారు. గోమాతలను పూజించడం వలన అంతా మంచే జరుగుతుంది అన్నారు. కనేకల్‌లో ఉండే రైతులైతేనేమి గోశాలలకు గడ్డి అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల్యం మాబు మారెప్ప, రాజేష్, రుద్ర తదితరులు పాల్గొన్నారు.

## అనాథాశ్రమంలో అన్నదానం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కమలపాడు రోడ్ లో ఉన్న అనాధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జూటూరు టైలర్ అనీష్ భార్య షహనాబ్ వీరి కుమారుడు హాజీ ఖాదిర్ 26వ పుట్టినరోజు సందర్భంగా శనివారం అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో చల్లగా ఉండాలని వృద్ధులు దీవించారు.

## అంగన్వాడి కార్యకర్తల ర్యాలీ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో గత 18 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు నిర్వర్తిక సమ్మెను నిర్వహించారు. అనంతరం శనివారం ర్యాలీ నిర్వహించి స్థానిక సచివాలయం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న వెల్ఫేర్ అధికారులకు వివిధ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మా సమ్మెను పరిగణం లోపు తీసుకోకపోగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తల విధులను సచివాలయంకి బదలాయించడం జీవో ఆర్డర్ చేయడం ఎంత మటుకు సబబు కాదని సచివాలయం సిబ్బంది మాకు మద్దతు తెలపాలని కోరారు.

## పారుడు వ్యాధి (పిపిఆర్) నివారణ టీకాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జాతీయ పౌరుడు వ్యాధి నివారణ కార్యక్రమములో భాగంగా శనివారం బెలుగుప్ప మండల పరిధిలోని ఎన్ గుండ్లపల్లి, శ్రీరంగాపురం, అంకం పల్లి, యలగల వంక, తండా గ్రామాల లో సుమారుగా 4795జీవాలకు పారుడు వ్యాధి (పి పి ఆర్) నివారణ టీకాలు వేయడం జరిగింది. మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా జీవాలకు ఫారుడు (పిపిఆర్) వ్యాధి టీకాలు వేయబడును అని పశు వైద్యాధికారి డాక్టర్ ఏ రమేష్ తెలియజేశారు.

## 'జగనన్న ఆరోగ్య సురక్ష 2.0పై' సమావేశం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బచ్చే హళ్లి గ్రామ సచివాలయంలో వచ్చే నెల 2వ తేదిన జరగబోయే జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 ప్రోగ్రాం కు ఇంటింటికి వెళ్లి బ్రోచర్స్ ఇచ్చి ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్న వారిని వాలంటరీ యాప్‌లో సర్వే చేయాలని అదే విధంగా ఆరోగ్యశ్రీ ఆప్ డౌన్లోడ్ చేయించాలని, డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యం శ్రీ పథకం గురించి ప్రజలకు తెలియజేయాలని వాలంటరీలకు సచివాలయ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆరోగ్య సిబ్బంది పాల్గోన్నారు.

## 'ఆడుదాం ఆంధ్ర' కబడ్డీ పోటీలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్పమండల వ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడా మైదానాలలో మన రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బెలుగుప్ప శ్రీనివాస్ నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కబడ్డీ పోటీలో బెలుగుప్ప, బెలుగుప్ప తాండ మధ్య 4 పోటీలు హెూరాహెూరీగా సాగాయి. ఈ పోటీలు శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో కరెస్పాండెంట్ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా వారి చేతుల మీదుగా కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, కాలువపల్లి పీడీ చంద్రశేఖర్, కేజీబీవీ పిడి సంధ్య, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నుంచి టిడిపిలోకి చేరిక...

## – పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత..



రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం కుంటిమద్ది పంచాయతీ సుద్దగుంటపల్లి ఎస్టి కాలనీకి చెందిన వైకాపా నాయకులు శనివారం మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో టిడిపి పార్టీలోకి చేరారు. వారిని మాజీ మంత్రి పరిటాల సునీత సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైకాపా నుంచి టీడీపీలోకి బీమ్లా నాయక్ ,గంగానాయక్ ,కురుబా బిల్లే నరసింహమూర్తి, కురుబ కప్పల గంగాధర్, మరియు శేషంపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కొంకె నారాయణ, కంసల శివ తదితరులు టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ కొత్తగా పార్టీలోకి చేరిన నాయకులను కలుపుకొని వెళ్లాలని, పార్టీ వారికి సముచిత స్థానం కల్పిస్తుందని 2024లో అందరూ కలిసి రాప్తాడు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి విజయాన్ని చేకూర్చాలని వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, మండల కన్వీనర్ కురుబ సుధాకర్, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, టిడిపి ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ ఫౌండేషన్ అనూషకు ఉత్తమ సేవా జాతీయ పురస్కారం



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం పట్టణంలో వి ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారానికి శ్రీరామ్ ఫౌండేషన్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి శనివారం ఉత్తమ జాతీయ సేవా పురస్కారం అందించడం జరిగింది.అనంతరం శ్రీరామ్ ఫౌండేషన్ వ్యవస్థపాకుల అనూష మాట్లాడుతూ సమాజ సేవలకోసం మా నాన్న శ్రీరామ్, నిరంతరం కృషి చేసేవారు, అయన మార్గంలో నేను కూడా సమాజానికి సేవలందించాలనే సంకల్పంతో శ్రీరామ్ ఫౌండేషన్ స్థాపించిన కొంతకాలానికె ఈ పురస్కారం అందుకోవడం చాలా సంతోషం అన్నారు, అలాగే మునుముందు ఇంకా మరెన్నో బహు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నాం అన్నారు.

## ఈవీఎంల ఓటింగ్ యంత్రాలపై అవగాహన కార్యక్రమం



నల్లమాడ, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ప్రజలు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. నిరక్షరా స్యులు, కొంతమంది ఎలక్ట్రానిక్ ఓటింగ్ చేసే సమయంలో పొరపాట్లకు తావి వ్వకుండా సక్రమమైన పద్ధతిలో ఓటును ఎలా వేయాలన్న విషయాల పైత హసిల్దార్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం పలు గ్రామాల్లో పర్యటించి అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. మండలంలోని చారుపల్లి ఎర్రవంకపల్లి వేళ్ళ మద్ది రెడ్డిపల్లి వంకర కుంట నల్లమాడ మేజర్ పంచాయతీ ఈ కార్యక్రమాలు నిర్వ హించినట్లు తహసీల్దా ర్ తెలిపారు. తహసిల్దార్ తో పాటు వీఆర్వో వాసుదేవ రెడ్డి, లక్ష్మీనారాయణ, నల్లప్ప, పెద్దన్న, ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ లోకేష్, వీఆర్ఏలు బాబు, బిఎల్వోలు ప్రజలు పాల్గొన్నారు.

# సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే...

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలం లోని ఆర్కే రోడ్డు నుండి గోవింద రాజులపల్లి వరకు రూ. 64 లక్షల రూపాయ లతో నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ను కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించారన్నారు. గత 30 సంవత్సరా లలో ఎన్నడూ జరగనున్నటువంటి అభివృద్ధిని అధికారం చేపట్టిన కొద్దిరోజుల్లోనే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారన్నారు. నియో జకవర్గ వ్యాప్తంగా 135 గ్రామాలకు అప్రో చ్ రోడ్లను నిర్మించి అత్యవసర సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గతంలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు తన పరిపాలనలో ఏనాడు కూడా గంపడు మట్టి కూడా వేసిన పరిస్థితి లేదని, ఈనాడు జగనన్న చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక లేనిపోని అబద్దాలతో బురద చల్లే కార్యక్రమాలు చేస్తున్నా రన్నారు. వీటన్నిటిని కూడా ప్రజలు చూస్తున్నారని, త్వర లోనే చంద్రబాబు నాయుడుకి మరియు వారి దుష్ట చతుష్టయం కు బుద్ధి చెప్తారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పం చులు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీ సీలు, మండల కన్వీన ర్లు,జె సి ఎస్ ఇన్చా ర్జులు, వివిధ శాఖల చైర్మన్ లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతిని ధులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివా ల య కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మాన్యువల్ స్కావెంజింగ్‌ను పూర్తిగా నిషేధించాలి

## – జిల్లా కలెక్టర్ అరుణ బాబు



పుట్టపర్తి మేజర్ న్యూస్: జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్లు పూర్తిగా నిషేధించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం 2013లోని నియమాలు' మాన్యువల్ స్కావెంజర్లకు పునరావసంపై కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్, డిఆర్ఓ కొండయ్య, కమిటీ సభ్యులు, మున్సిపాలిటీ కమిషనర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధం 6.12.2013 నుండి అమలులోకి వచ్చింది. ఈ తేదీ నుండి మాన్యువల్ స్కావెంజింగ్ కోసం ఏ వ్యక్తిని నియమించడం కుదరదు. మాన్యువల్ స్కావెంజింగ్ చట్టం, 2013లోని నిబంధనలను ఉల్లంఘించి ఇలాంటి పనుల ఎవరైనా వ్యక్తిని లేదా ఏజెన్సీని వాడుకుంటే, పై చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష రూ. లక్ష జరిమానా లేదా రెండూ విధిస్తారని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నాయన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో, మేజర్ పంచాయతీలలో పనిచేసే పారిశుద్ధి కార్మికులకు బ్లౌసెస్, బూట్లు, మాస్కులు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సఫాయి చర్మ కార్మికులకు జిల్లాలో 14 మందికి రుణాలు అందజేయడానికి డీఎల్ఆర్సి సమావేశంలో తీర్మానించడం జరిగిందని, త్వరలో లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో వారికి రుణ పరపతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. మాన్యువల్ స్కావెంజర్లు, వారిపై ఆధారపడిన వారికి రెండు సంవత్సరాల వరకు రూ.మూడు వేల చొప్పున స్టైపెండ్ చెల్లిస్తూ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తారు. స్వయం ఉపాధి పొందడానికి రూ.ఐదు లక్షల వరకు మూలధన సబ్సిడీ ఇస్తారు. ఈ మొత్తాన్ని పారిశుద్ధ్య సంబంధిత ప్రాజెక్టులకు కూడా ఉపయోగించుకోవచ్చు. గుర్తింపుపొందిన మాన్యువల్ స్కావెంజర్ల కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీపీఎంజేఏవై) కింద ఆరోగ్య బీమా సదుపాయం కల్పిస్తారు.

# అధిష్టాన ఏకపక్ష నిర్ణయానికి.. ప్రజాప్రతినిధుల మూకుమ్మడి రాజీనామాలు



తనకల్లు, మేజర్ న్యూస్ : వైసిపి అభివృద్ధికి తోడ్పడిన చేస్తున్న నాయకులు కార్యకర్తల అభిప్రాయం తీసుకో కుండా అధిష్టానం ఏకపక్ష నిర్ణయం తీసు కోవడం పై శనివారం తనకల్లు మండల వైయస్సార్సీపి మండల కన్వీనర్, ఎంపీపీ చెలియా కౌసల్య, కో ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు, సర్పం చులతో పాటు ముఖ్య నాయ కులు, రాజీ నామా పత్రాలను ఎంపీడీవో పూల నరసింహులుకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 ముందు నుండి పార్టీ అభివృద్ధికి బలోపే తానికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి కి అవమానం చేసేలా అధిష్టానం నిర్ణయం తీసుకోవడం ఎంతవరకు సమం జసం అని ప్రశ్నించారు. నాయకులకు, కార్య కర్తలకు అండగా ఉండి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ నియోజక వర్గంలోని ప్రతి గడపకు తిరిగి సమస్యలు తెలు సుకుని పరిష్క రించు కుంటూ ప్రజలతో మమేకమై ఉన్న డాక్టర్ పీవీ సిద్ధారెడ్డికి టిక్కెట్టు నిరాకరిం చడం జీర్ణించుకోలేని విషయం అన్నారు. అధిష్టానం పునరాలోచించుకోవాలని నాయ కులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసు కొని కదిరి ఎమ్మెల్యే టికెట్ విషయంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి ,ఎంపీపీ వైవి కౌసల్య, కో ఆప్షన్ మెంబెర్ రహంతుల్లా సర్పంచులు ఎంపీ టీసీలు నాయకులు హేమ శేఖర్ రెడ్డి, నీలకంఠారెడ్డి, చిదానంద రెడ్డి, గణేష్ రెడ్డి, రామ్ దేశాయ్, భక్తవత్సల రెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రెడ్డప్పరెడ్డి శ్రీనివాసులు తబ్రొజ్ కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

# ఒక వర్గానికి ఉపయోగపడేలా వైసిపి సామాజిక బస్సు యాత్ర

## – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో ఈనెల 29 జరిగిన వైసిపి సామాజిక సాధికార బస్సుయాత్ర కేవలం ఒక రెడ్డి సామాజిక వర్గానికి ఉపయోగపడేలా సాగిందనిజనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ధ్వజమెత్తారు. శనివారం నగరంలోని జనసేన పార్టీ మహిళా కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ సామాజిక బస్సు యాత్ర కోసం నగరంలో నిత్యం రద్దీగా ఉండే తిలక్ రోడ్డు,గాంధీ రోడ్లను రద్దుచేసి అక్కడ ఉన్న దుకాణాలను ఒకరోజు ముందు తాళాలు వేయించి చిరు వ్యాపారుల పొట్టలు కొడుతూ ప్రయాణికులు అష్టకష్టాలకు గురిచేసి జగన్ రెడ్డికి భజన చేయడానికి సామాజిక యాత్రలో వైసీపీ నాయకులకు సమయం సరిపోయిందని తెలిపారు.రాష్ట్రంలో సింహబాగం పదవులన్ని జగన్ రెడ్డి తన సామాజిక వర్గానికే ఇచ్చుకోని మిగిలిన పదువులు నిధులు లేని బీసీ,ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు చైర్మన్లుగా మాత్రమే వారిని నియమించి రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ జగన్ రెడ్డి మేలు చేశాడనే చూపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కానీ ఇది ముమ్మాటికీ అపద్ధం ఇదే రాయలసీమలో ఉమ్మడి నాలుగు జిల్లాలకు గాను 52 అసెంబ్లీ స్థానాలు ఉంటే 11 ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్ కాగా మిగిలిన 41 అసెంబ్లీ స్థానాలను ఐదింటిని మాత్రమే బీసీలకు కేటాయించి మిగిలిన 36 అసెంబ్లీ స్థానాలు తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు కేటాయించారని, ఇదేనా సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి పేర్ని నాని నిత్యావసర ధరలు పక్క రాష్ట్రాల్లో తెలుసుకొని వచ్చాను అంటున్నావ్ ఇక్కడే అనంతపురం నగరంలో ఉన్న సమస్యలు కూడా ఒక్కసారి తెలుసుకొని మాట్లాడి ఉంటే బాగుండేదన్నారు. అనంత వెంకటరామిరెడ్డి సచురేషన్ పద్ధతి గురించి మాట్లాడుతున్నాడని, 982 నామినేటెడ్ పదవులకి దాదాపు 740 మందిని మీ సామాజిక వర్గానికి చెందిన వారినే నియమించడం



సచూరేషన్ పద్ధాత అని ప్రశ్నించారు.మాట్లాడితే అనంతపురం నగర అభివృద్ధికి జగన్ మోహన్ రెడ్డి రూ. 800 కోట్లు ఇచ్చాడు అంటున్నావ్ ఎక్కడ అనంతపురంలో అభివృద్ధి జరిగింది,నగరంలో ప్రధాన ప్రాంతాలలోనే రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవస్తంగ ఉంది.. ఆ 800 కోట్ల రూపాయలు కేవలం మీరు దోచుకోవడానికి మాత్రమే ఉపయోగ పడ్డాయన్నారు. 23వేల ఇళ్లపట్టలు ఇచ్చామని చెబుతున్నారని,2023 సంక్రాంతికి ఇల్లు కట్టించి ఇంటి తాళాలు యజమానికి చెప్పారు, కానీ 2024 సంక్రాంతి వచ్చి మీ ప్రభుత్వం పడిపోయే కాలం వచ్చిన ఇంకను ఇల్లు పూర్తి కాలేదని ఇక ప్రజలకు ఎప్పుడు ఇస్తారని, పసిడి ప్రభుత్వం మోసాలు అన్నిటిని ప్రజలకు ఎవరిస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో వైసీ ప్రభుత్వాన్ని ఇంటికి స్వాగత ఖాయమని ఆమె తెలిపారు.

## కోరం లేక మున్సిపల్ సమావేశం వాయిదా



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరగాల్సి ఉండగా కోరం లేక పోవడంతో వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు. కౌన్సిల్ సమావేశానికి చైర్ పర్సన్ నజీమున్నీ సాదిక్, వైస్ చైర్మన్లు కొమ్ము గంగాదేవి, రాజశేఖర్ రెడ్డి తోపాటు వైఎస్ఆర్ సీపీకి చెందిన 15 మంది కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో సమావేశం వాయిదా పడేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డికి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం టికెట్ నిరాకరించిందన్న నెపంతో ఇటీవల 15 మంది వైసీపీ కౌన్సిలర్లు పదవులకు రాజీనామా చేయడం జరిగింది. ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి కాకుండా ముస్లిం మైనార్టీలకు టికెట్ ఇవ్వాలను కుంటే స్థానికంగా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారికి ఇవ్వాలని కౌన్సిలర్లు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యేను పరిగణలోకి తీసుకొని ఎమ్మెల్యే అభ్యర్థిని అధిష్టానం పార్టీ మరోసారి గెలుపునకు కృషి చేస్తామని కౌన్సిలర్ల వాదనగా ఉంది. శనివారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్ దిల్షాద్ న్నిషా, షబ్బీర్ , ఆల్ఫా ముస్తఫా, ఉషారాణి, ఇండిపెండెంట్ కౌన్సిలర్ మహబూబ్ బాషాలు మాత్రమే హాజరయ్యారు.కౌన్సిలర్లు సమావేశాన్ని బాయికాట్ చేయడంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

## ఇళ్ళ మధ్యలో మసీదు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలి

రాయదుర్గం టౌన్ న్యూస్ :రాయదుర్గం పట్టణంలోని భం భం స్వామి లేఔట్లో అత్యదికంగా హిందువుల నివసిస్తున్న ఇళ్ళ మధ్య ప్రభుత్వం పేదల కోసం ఇచ్చిన ఇంటి స్థలంలో మసీదు నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నారని, ఇలా చేస్తే ఇక్కడ మొత్తం హిందువులేని వసిస్తున్నందున ఇబ్బందులు ఏర్పడుతాయని ఆ కాలనీ వాసులు విశ్వ హిందూ పరిషత్ రాయదుర్గం శాఖ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు. రాయదుర్గం పట్టణంలో విచ్చలవిడిగా ఎక్కడ పడితే అక్కడ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి మరియు ప్రభుత్వం ఎంతో గొప్ప ఉద్దేశంతో పేదల కోసం ఇచ్చినకాళ్ళను, ఇంటిస్థలాలను కొంతమంది చెడుద్దేశంతో ఆక్రమించుకొని అక్కడ అక్రమ మసీదులు నిర్మిస్తున్నారు.అధికశాతం మంది. హిందువులు నివసిస్తున్న ప్రాంతంలో మసీదులు నిర్మించడం వలన అక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై పట్టణంలోని వివిధ ప్రాంతాల ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు వ్రాతపూర్వక విజ్ఞప్తి చేస్తూ "ఇళ్ళ మధ్యలో మసీదుల నిర్మాణం చేపడితే మాకు ఇబ్బందులు తలెత్తురాయని అప్పలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాయదుర్గం అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్ పాల్గొన్నారు.

## శింగనమల కానిస్టేబుల్ షబ్బీర్‌ను సస్పెండ్ చేసిన జిల్లా ఎస్పీ

- షబ్బీర్ ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు పత్రికలు, సోషల్ మీడియాలో వైరల్ కావడంపై ఎస్పీ తక్షణ స్పందన
- ప్రాథమిక విచారణ ఆధారంగా సస్పెన్సన్ ఉత్తర్వులు జారీ
- డీఎస్పీ స్థాయి అధికారిచే సమగ్ర విచారణకు ఎస్పీ ఆదేశాలు జారీ
- ప్రజలతో ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించకుంటే చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : శింగనమల కానిస్టేబుల్ షబ్బీర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. షబ్బీర్ ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు సోషల్ మీడియా, పత్రికలలో వైరల్ కావడంపై ఎస్పీ తక్షణమే స్పందించారు. ప్రాథమిక విచారణ ఆధారంగా జిల్లా ఎస్పీ సస్పెన్సన్ ఉత్తర్వులు జారీ చేశారు. శింగనమల పోలీసు స్టేషన్ కు ఎదురుగా ఉన్న లేడీస్ కార్నర్ వద్ద కొంత మంది యువకులుపై కానిస్టేబుల్ షబ్బీర్ నిన్న రాత్రి దురుసుగా ప్రవర్తించాడు. అడ్డుగా వెళ్లిన మహిళ పట్ల దురుసుగా వ్యవహరించినట్లు వైరల్ కావడంపై ఎస్పీ సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై డీఎస్పీ స్థాయి అధికారి ద్వారా సమగ్ర విచారణ జరిపించేలా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

## పౌర హక్కులపై అవగాహన..

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలం లోని గుడ్డ గురికి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని పౌర హక్కులపై మండల స్థాయి అధికారులు ఎంపీడీఓ ఆజాద్, డీటీ భాగ్యలక్ష్మి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పౌరులందరికి రాజ్యాంగం సమాన హక్కులు కల్పించందన్నారు.ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్ట రీత్యా నేరం అన్నారు.రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డీ కృష్ణప్ప, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అనామకుడికి టికెట్ కేటాయిస్తే ఎలా?

- ఎమ్మెల్యే సిద్దారెడ్డికే మరోసారి అవకాశం కల్పించాలి
- ఎంపీపీతో పాటు ప్రజా ప్రతినిధులు రాజీనామాలు
- నామినేటెడ్ పదవులకు పలువురు రాజీనామా
- పార్టీ హైకమాండ్ పునరాలోచించుకోవాలి
- మీడియా సమావేశంలో ఎంపీపీ రమణారెడ్డి



రాజీనామా పత్రాలను చూపుతూ మాట్లాడుతున్న ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు

**నల్లచెరువు, మేజర్‌న్యూస్ :** పార్టీ అవిర్భావం నుండి కార్యకర్తలు, నాయకులకు కొండంత భరోసా కల్పించి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సైతం గెలిపించిన నాటి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా అధికార పార్టీలోకి వెళ్లినప్పటికీ ఎక్కడా నిరుత్సాహ పడకుండా మారుమూలగ్రామాలకు సైతం పలుమార్లు పర్యటించి కార్యకర్తలకు ధైర్యం చెప్పి అండగా నిలబడిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి కష్టాన్ని, నష్టాన్ని పార్టీ హైకమాండ్ గుర్తించి మరోసారి అవకాశం కల్పిస్తే అఖండ మెజార్టీతో గెలిపించుకొంటామని, పార్టీకి ఏ మాత్రం సంబంధం లేనివ్యక్తికి టికెట్ కేటాయించే అవకాశం ఉండడం ధౌర్భగ్యమని, కనీసం నియోజకవర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా కొంత మంది ఇచ్చిన తప్పుడు నివేదికలతో అనామకుడికి టికెట్ కేటాయించే అవకాశం ఉండడం సరికాదని, పార్టీ అధిష్టానం పునరాలోచించు కోవాలని, పార్టీ నిర్ణయించే విధానం పట్ల ముందస్తుగానల్లచెరువు మండలంలో ఆ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతటితో ఆగకుండా ప్రజా ప్రతినిధులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డితో పాటు ఆరుగురు ఎంపీటీసీలు, ముగ్గురు సర్పంచ్‌లు, కోఆప్షన్ మెంబరు, సింగిల్ విండో అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, పాలపాటిదిన్నె ఆలయ కమిటి చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ గోవిందురెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రారెడ్డి, ఆదిమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రాజప్ప, తనకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శంకర, ఓబీసీ రాష్ట్ర డైరెక్టర్ తాతం ధనుంజయ, ఎంపీటీసీలు మాధవీలత, సుమియా, నరసింహారెడ్డి, సుజాతమ్మ తదితరులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడుతూ రెండు ఎన్నికలలో వైకాపా అభ్యర్థులను గెలిపించుకొన్నామని, మరోసారి గెలిచే అవకాశం ఉన్నప్పటికీ పార్టీ హైకమాండ్ టికెట్ మార్పు చేసే అవకాశం ఉందని ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. ఒకవేళ మైనార్టీ అభ్యర్థికి టికెట్ కేటాయించాలనుకొన్నప్పుడు పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసినా మైనార్టీ నాయకులకు అవకాశం కల్పించాలని, స్థానిక ఎమ్మెల్యే సిద్దారెడ్డి అభిప్రాయం మేరకు పూల శ్రీనివాసులురెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, బత్తల హరిప్రసాద్, మాజీ మంత్రి షాకీర్ తదితర పార్టీ పెద్దలను కూర్చొబెట్టి వారి సూచనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. గతంలో వైకాపా గుర్తుపై గెలిచిన అత్తార్ చాంద్‌బాషా ప్రత్యర్థి పార్టీ నాయకుడితో భయపడి అధికార పార్టీలోకి వలస వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ అధిష్టానం పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సింగిల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలు, నాయకులకు కొండంత భరోసా కల్పించి అన్ని విధాల అండగా ఉండిన సిద్దారెడ్డికే మరోసారి అవకాశం కల్పించాలని పార్టీ అధిష్టానంను కోరారు. కార్యకర్తల ఆవేదనను అర్థం చేసుకోకుండా ఇతరులకు అవకాశం కల్పించేలా నిర్ణయం తీసుకోవడం సబబు కాదన్నారు. పాలపాటిదిన్నె ఆలయ కమిటి చైర్మన్ దేవిరింటి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ అందరి వాడు ఎమ్మెల్యే సిద్దారెడ్డి అని, అలాంటి వ్యక్తిని కాదని మరొక సారి పార్టీ టికెట్ కేటాయించడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటిఅధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, సోమిరెడ్డి, యువ నాయకుడు సానే హరినాథరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రహదారి గోతిలో తట్టెడు మట్టి వేయలేని ప్రభుత్వం

- తట్టా బుట్టా సర్దుకొనే సమయం ఆసన్నమైంది. కంది కుంట వెంకటప్రసాద్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** సుమారు ఐదు సంవ త్సరాల వైకాపా అస మర్ధ పాలన కారణంగా రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చాయలు కనిపించడం లేదని, రహదారులలో ఏర్పడ్డ గోతులలో తట్టెడు మట్టి వేయలేని దుస్థి తిలో ప్రభుత్వం ఉంద న్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల భ్రష్టు పట్టించిన వైకాపా త్వరలోనే దట్టా బుట్టా సర్దుకొని పోయే పరిస్థితి నెలకొందని కదిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బస్సు షెల్టర్ వద్ద జాతీయ రహ దారిపై ఏర్పడ్డ గుంతల కారణంగా ప్రజలు వాహనదారులు పడు తున్న ఇబ్బందులను తొలగించేలా ప్రభుత్వం సత్వరమే చర్య చేపట్టాలని సిపిఐ నాయకులు ఆదివారం రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఈ సమయంలో కదిరి నుండి అనంతపురం వైపు వెళ్తున్న కందికుంట వెంకట ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు టిడిపి తరఫున మద్దతు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలు గున్నర సంవత్సరాల వైకాపాలనలో అభివృద్ధి కొంటు పడిందని, అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో నెలకొన్న ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా, అన్ని రాజకీయ పక్షాలు, తమ న్యాయమైన హక్కు లు, భద్రత కోసం అన్ని ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు, ఒప్పంద ఉద్యోగులు గా విధులు నిర్వహిస్తున్న వారు ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళనలో నిరస నలు పెద్ద ఎత్తున తెలుపుతున్న, నేను ఉన్నాను నేను విన్నా ను అన్న జగన్మోహన్ రెడ్డి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. రహదారిలో ఏర్పడ్డ గోతులపై తట్టెడు మట్టి వేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రం లో కేంద్ర నిధులతో చేపట్టిన రహదారులు పనులు మాత్రమే జరుగుతున్నాయి అన్నారు. అన్ని రంగాల లో వ్యవస్థలను నాశ నం చేసిన వైకాపాకీ ప్రజలు గుణపాఠం నేర్పుతారన్నారు. అనంతరం సిపిఐ నాయకులు ఈ విషయమై తాసిల్దార్ కు వినతిపత్రం అందివ్వడానికి కార్యాలయానికి వెళ్ళగా అధికారులు అందు బాటులో లేకపోవ డంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, తిప్పయ్య, కృష్ణయ్య, డాబా రామకృష్ణ, అమర్నాథ్ చౌదరి, దేవేంద్ర నాయక్, టిడిపి నాయకులు మనోహర్, తుమ్మల సూరి, నారాయణ స్వామి పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులతో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకుందాం

- డిఎస్పి గంగయ్య



**తాడిపత్రి మేజర్ న్యూస్:** నూతన సంవత్సర వేడుకలు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని డీఎస్పీ గంగయ్య శనివారం తెలియచేసారు. న్యూ ఇయర్ సందర్భంగా అర్ధరాత్రి వేళల్లో మైనర్ పిల్లలు మద్యం సేవించి వాహనాలు నడపడం త్రిబుల్ డ్రైవింగ్ మరియు శబ్ద కాలుష్యంతో ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటా అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరు సాధ్యమైనంత వరకు బయటకు రాకుండా ఇంటి దగ్గర నే న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని.తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ పోలీస్ శాఖ తరుపున డీఎస్పీ గంగయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

### ధర్మవరం సబ్ డివిజన్

# పోలీస్ స్టేషన్లకు 18 పతకాలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి డివిజన్లోని ఏడు డివిజన్ లో గల పోలీస్ స్టేషన్లకు ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు మూడు రోజులపాటు పుట్టపర్తిలో ఏపీ పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2023 వివిధ క్రీడలు నిర్వహించబడ్డాయి. ఈ క్రీడలు డిఎస్పి శ్రీనివాసులు, బత్తలపల్లి ఎస్సై ,పట్నం ఎస్సై ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగాయి. ధర్మవరం సబ్ డివిజన్లో 26 మంది విజేతగా కావడం జరిగింది. ఈ క్రీడల్లో వాలీబాల్, బాస్కెట్బాల్, సెటిల్, కబాడీ, జావిరిన్ త్రో, షాట్ పుట్, డిస్కస్ త్రో, పరుగు పందెం లాంటి క్రీడలు అత్యంత ఉత్సాహపరంగా కొనసాగాయి. ఇందులో ధర్మవరం సబ్ డివిజన్ కు గాను 18 పతకాలతో పాటు, ప్రశంసా పత్రాలు, మెడల్స్, మెమెంటోళ్లను గెలుచుకున్నారు. అదేవిధంగా జిల్లాలోని ఏడు డివిజన్లో పుట్టపర్తి ఓరల్ ఛాంపియన్షిప్లో రన్నర్ గా మొదటి కప్పును అందుకోగా, ధర్మవరం డివిజన్ రన్నర్గా ద్వితీయ బహుమతి నీ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మవరం డివిజన్ పోలీసులు వివిధ క్రీడల్లో అత్యంత ప్రతిభ



కనబరిచినందుకుగాను ఎస్పీ మాధవరెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఇటువంటి క్రీడలు జిల్లా స్థాయిలో నిర్వహించడం మా డివిజన్ పోలీసులకు నాకు ఎంతగానో సంతోషంగా ఉందని డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు.

# ధర్మవరంలో టిడిపి జెండా ఎగురుతుంది

**- ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరంలో కచ్చితంగా టిడిపి జెండా ఎగురుతుందని నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని పోతుల నాగేపల్లి,కన్నంపల్లి గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి మినీ మెనీ మెనీ ఫస్ట్ ఒక సంబంధించిన పథకాలను వివరిస్తూ కరపత్రాలను వారు పంపిణీ చేశారు. అక్కడి ప్రజలు కూడా శ్రీరాముకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడ చూసినా సమస్యలు కనిపిస్తున్నాయని అభివృద్ధి అన్నది ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వములో ఎక్కడా కనిపించలేదని వారు దుయ్య బట్టారు. కేవలం కొంతమందికి మాత్రమే సంక్షేమ పథకాలను అందించి మొత్తం అంతా మంచి చేస్తామన్న భ్రమలో నేడు ఈ ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇప్పటికే గ్రామ ప్రజలు వాస్తవాలు తెలుసుకున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో అధికార పార్టీ అరాచకాలకు అడ్డుకట్టు వేయాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత తాను



తీసుకుంటానని తెలిపారు. ఎవరు ఎటువంటి అడ్డంకులు సృష్టించిన, బెదిరింపులకు గురిచేసిన, ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడం మాత్రం ఖాయమని వారు స్పష్టం చేశారు. టిడిపి పథకాలపై ప్రజలు ఇప్పటికే హర్షం వ్యక్తం చేస్తున్నారని, అధికారంలోకి వచ్చినాక గ్రామాల్లో సమస్యలన్నీ తప్పక పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి, రూరల్ కన్వీనర్ లక్ష్మన్న, మాజీ జడ్పిటిసి రామాంజనేయులు, మాజీ ఎంపీపీలు మద్దిలేటి, వేణుగోపాల్ రెడ్డి, గోట్లురూ శ్రీనివాసులు, విజయసారథి, కమతం కాటమయ్య తోపాటు ఆది, రామంజి, ధన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుకొండ ఎమ్మెల్యే టికెట్టు శంకరనారాయణకే ఇవ్వాలి

**- చైర్మన్ ఉమర్ ఫరూక్, కౌన్సిలర్లు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో చైర్మన్ ఉమర్ ఫరూక్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్, కౌన్సిలర్లు మాట్లాడుతూ పెనుకొండ ఎమ్మెల్యే టికెట్ శంకర్నారాయణకే ఇవ్వాలని, వేరేవారికిస్తే పెనుకొండ తేదేపా వశమౌతుందన్నారు. కళ్యాణదుర్గం ప్రజలు ఉషశ్రీని వద్దంటే, ఆమెను మా పెనుకొండకు ఎలా పంపిస్తారంటూ ఆగ్రహించారు. వైసిపి పార్టీ పెద్దలు మరోసారి పునర్ ఆలోచన చేసి మరో సారి శంకరన్న కే టిక్కెట్ ఇవ్వాలని, సర్పంచుల నుంచి మున్సిపాలిటి వరకు అన్ని పదవులలో వైసిపి పార్టీని గెలిచిన ఘనత మా శంకర్నారాయణదేనన్నారు. ఈ సారి శంకరన్నకు టికెట్ ఇవ్వండి, అఖండ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపుతామన్నారు. శంకరన్నను కాదని ఉషశ్రీ కి టికెట్ ఇస్తే ఎవరు మనస్ఫూర్తిగా పనిచేయరన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సునీల్ కుమార్చ కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, తయుబ్ సద్దా, రామాంజనేయులు, భాస్కర్ నాయక్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త కనకదాసు

### విగ్రహావిష్కరణలో పాల్గొన్న సవితమ్మ

**పెనుకొండ, మేజర్ న్యూస్ :**

కుప్పం నియోజకవర్గ కేంద్రంలో కురుబ కుల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాసు విగ్రహంను మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కురుబ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ కార్యక్రమానికి హాజరై జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును ఘనంగా సత్కరించి కనకదాసు చిత్ర పటాన్ని అందచేశారు. అనంతరం సభను ఉద్దేశించి సవితమ్మ ప్రసిగి ంచారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న కురుబ కులస్తులు పాల్గోన్నారు.



## జనవరి12 వరకు అభ్యంతరాల స్వీకరణ, నూతన ఓటు హక్కుకు గడువు పెంపు :తహసిల్దార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర, జిల్లా, ఆర్డీవో, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు నమోదు కార్యక్రమం, అభ్యంతరాల స్వీకరణ ను జనవరి 12వ తేదీ వరకు పొడిగించినట్లు తహశీల్దార్ యుగేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా, బిఎల్ ద్వారా, స్థానిక తహసిల్దార్ కార్యాలయం ద్వారా ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఓటు హక్కును పొందాలని తెలిపారు. డిసెంబర్ 10 తరవాత వచ్చే క్లైమ్స్ ను జనవరి 12లోగా పూర్తి చేస్తామని తెలిపారు. తదుపరి జనవరి 22న ఓటర్ జాబితాను ప్రకటించడం జరుగుతుందని వారు తెలిపారు. కావున ఇంతవరకు ఓటు హక్కు లేనివారు, తొలగింపులు, మార్పులు, బదిలీల కొరకు జనవరి 12వ తేదీ వరకు గడువు ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య అక్షింతల ఊరేగింపు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శనివారం అయోధ్య శ్రీ సీతారాముల అక్షింతలను ఊరేగించారు. ముందుగా విశ్వహిందూ పరిషత్ సభ్యుల ఆధ్వర్యంలో వినాయకుడి ఆలయం వద్దకు చేర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేళతాళాలు మంగళ వాయిద్యాల మధ్య పట్టన పురవీధుల్లో ఊరేగింపుగా జై శ్రీరామ్ అంటూ నినాదం చేశారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కుప్పంలో భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ వేడుకలు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు శనివారం కుప్పంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జి బికె పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ మా కురుబ కులానికి సంబంధించిన అంశాలుని నెరవేర్చాలని తెలియజేయగ అనంతరం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు కురుబలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్థసారథి ప్రతిపాదించిన ఈ హామీలను వివరిస్తూ బీసీ కులల్లో కురుబలకు మొదట స్థానం కల్పిస్తాననీ హామీ ఇచ్చి, తిరుపతి దేవస్థానంలో టీటీడీ బోర్డు సభ్యులుగా నియమిస్తానని, విధంగా కురబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు రాష్ట్ర పండుగగా నిర్వహిస్తానని, గొర్రెల పెంపకదారులకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చి సబ్సిడీ ద్వారా రుణాలను, భూములను ఇస్తానని, కురుబల అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గలలో చట్ట సభలలో రాజకీయం ప్రాధాన్యత ఇస్తానని, గుడికట్లు పూజలకు గౌరవవేతనం రూ.5116లు నుండి మొదలుపెట్టి పెంచకుంటూ పోతామన్నారు.

## శంకర్ నారాయణ ముద్దు... ఉషశ్రీ చరణ్ వద్దు

**-ఉషశ్రీ కి పెనుగొండ టికెట్ ఇస్తే ఓటమి చవి చూడడం ఖాయం**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మరి ఒక్కసారి మాల గుండ్ల శంకర్ నారాయణకి అవకాశం కల్పించాలని కోరుచున్నాము. 2014 నుండి పెనుగొండలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వచ్చారు. అలాంటి ఎమ్మెల్యేను మార్చకుండా మరోసారి శంకర్ నారాయణకి అవకాశం ఇవ్వాలని పెనుగొండ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షులు ఎంపీపీ గీతా రామ్ మోహన్ రెడ్డి, జడ్పిటిసి శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్, మండల కన్వీనర్ బాబు పవన్, కన్వీనర్ నరసింహులు, సచివాలయాల కన్వీనర్ శ్యాం నాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ సంఘాల నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



## చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

అమడగూరు, మేజర్ న్యూస్ : చట్టాలపై ప్రజలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివా రం మండల పరిధిలోని కసముద్రం గ్రామం లో పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసి ల్దార్ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో పొందపరచిన పౌర హక్కులపై గ్రామ స్తులకు అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో పౌర హక్కు ల పై పూర్తిగా అవగాహన ఉంటే ఆ గ్రామం పూర్తిగా అభివృద్ధికి దోహదపడుతుందని తహసిల్దార్ వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం గ్రామస్తులకు పౌర హక్కులు, వాటి ఆవశ్యకతపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ధనుంజయ, ఆర్ ఐ ఈశ్వరయ్య, వీఆర్వో హరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిర్దేశిత లక్ష్యాలను చేరుకున్న టిడిపి శ్రేణులకు సన్మానం

మడకశిర మేజర్ న్యూస్ : పార్టీ అధిష్టానం రాష్ట్ర భవిషత్ , ప్రజల ఉజ్వల భవిషత్ ను కాంక్షించిరాబోవు రోజుల్లోరాజ్యాధికారంలోఅమలు చేయబోయే పథకాలకు సంబంధించి నిర్దేశించి ఆదేశించిన అంశాల పనితీరులో లక్ష్యాన్ని చేరకున్న శ్రేణులకు ఆంగ్ల సంవత్సరాదిన సన్మానించ నున్నట్లు పట్టణంలోని బాలాజి నగర్ లోని పార్టీ కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేసింది . నియోజక వర్గ సమన్వ యకర్త సారథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ పనితీరులో ఈ నెల 31వ తేదీ లోపల 90% పైన %ం% 100% పూర్తి చేసుకున్న బూత్ఇన్చార్జిలకు , టిడిపి యాప్ ద్వారా 30000 వేలు పాయింట్లు సాధించిన వారికి నూతనఆంగ్ల సంవత్సరం జనవరి రోజున ఘనంగా సన్మానించబడుతుందని పేర్కొంది. దీనికి తోడు నియోజవర్గ వ్యాప్తంగా ఇతర పార్టీల నుంచి వలస వచ్చేవా రిని పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందని పేర్కోంది. ఆంగ్ల సంవత్సరాదిన కొంగ్రొత్త ఆశయాలతో , బవిషత్ ప్రణాళికలపై చర్చించు కోవలసిన మహత్తర అవకాశాలంలో పాలు పంచుకోవడంలో భాగంగా ఏర్పాటు చేసిన నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశ కార్యక్రమానికి తప్పనిసరిగా విధిగా సంఘటితంగా రాష్ట్ర కార్యదర్శులు, అన్నీ మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, జిల్లా మైనార్టీ సెల్, ఎస్సీసెల్, అద్యక్షులు, జెడ్పీటీసీ కి, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,సర్పంచులు,మాజీ సర్పచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు,పంచాయితి అద్యక్షులు, తెలుగు యువత,టీఎన్ఎస్ఎఫ్,టి ఎన్ టి యు సి,మహిళలు ఐటీడీపీ ,అనుబంధ సంఘాల శ్రేణులు, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు, అందరూ తప్పక అదిఖ సంఖ్యలో తరలి వచ్చి హాజరు కావాలని పార్టీ కార్యాలయం పిలిపిచ్చింది.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాల పాటి దీన్ని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భముగా ఉద యం నుండీ ఆలయ శుద్ధి, అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజలు, ప్రత్యేక అలంకరణ తో పాటు దూప, దీప నైవేద్యాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తాదులు తరలివచ్చి మొక్కుబడులు తీర్చు కున్నారు. అన్నదానం పలువరు దాతలు విరా ళాలు అందించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదా నం నిర్వహించారు.



## విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

తనకల్లు, మేజర్ న్యూస్ : సత్యసాయి బాబా జయంతినీ పురస్కరిం చుకొని మండలం లోని చీకటిమాని పల్లికి చెందిన సత్యసాయి సేవా సమితి ఆధ్వ ర్యంలో శనివారం నల్లగుంట్ల పల్లి తనకల్లు ప్రభుత్వ జూనియర్ కాలేజీ సాయిరాం పాఠశాలలో అమ్మ ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీ ల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటో తో పాటు ప్రశంసా పత్రాలు శనివారం అందజే శారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి ట్రస్ట్ సభ్యులు మురళి కృష్ణ రెడ్డి, కిరణ్మయి, కిష్టప్ప, ఉపాధ్యా యులు సురేష్, సతీష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.



## జగన్‌వి నవరత్నాలు కావవి నవమోసాలు

**- నియోజకవర్గ సమన్వ యకర్త గుండుమల తిప్పేస్వామి**



మడకశిర మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమం పెరిట అమలు చేసిన నవరత్నాల పథకాలు కాస్త నవమోసాల య్యాయని టిడిపి నియోజక వర్గ సమన్వయ కర్త గుండు మల తిప్పేస్వామి ఎద్దేవా చేశారు . శనివారం బాలాజీ నగరలో వుంటున్న తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతు ఎన్నికల హామీల అమలులో సిఎం జగన్ వైఫల్యం అయ్యారని పేర్కొన్నారు. ప్రధానంగా నవరత్నాలు , ఎన్నికల మేనిఫెస్టో , జగన్ రెడ్డి పాదయాత్ర హామీల అమలులో 85% వైపల్యం చెందారన్నారు. ఈ నేపత్యంలోనే నవరత్నాలు నవమోసాలయ్యాయి అని పేర్కొంటు ప్రచురించిన పుస్తకాన్ని పార్టీ శ్రేణులతో కూడి గుండుమల విడుదల చేశారు. పుస్తకం విడుదల కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మనోహర్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు బక్తర్, మండల కన్వనర్లు మద్దన కుంటప్ప, గ్రామీణ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, కౌన్సిలర్ ఉమాశంకర్, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామాంజినేయులు, సీనియర్ నాయ కులు సుబ్బారెడ్డి, యూనిట్ ఇంచార్జీ తిమ్మరాజు,మండల రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ హర్ష వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో విభిన్న ప్రతిభావంతులు రాణించాలి

**- సమగ్ర శిక్ష ఏపీసి వరప్రసాదరావు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాకు చెందిన విభిన్న ప్రతిభావంతులు ప్యారా ఒలంపిక్స్ లో అంతర్జాతీయ స్థాయి పథకాలను సాధించాలని సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త జూలుకుంట వరప్రసాద రావు ఆకాంక్షించారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఆరవ సీనియర్ పేరవలంపిక్స్ క్రీడల్లో మన జిల్లాకు చెందిన పలువురు విభిన్న ప్రతిభ అంత క్రీడాకారులు పాల్గొని పథకాలను సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక అశోక్ నగర్ లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు పథకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు మామూలు మనుషులకు ఏమాత్రం తీసిపోరని వారు ఏదైనా సాధించగలరని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతో క్రీడలకు సమగ్ర శిక్ష నుంచి పూర్తి సహకారం ఉంటుందని కనుక జిల్లా క్రీడా ప్రాధికారక సంస్థ వారు కూడా ప్యారా ఒలంపిక్స్ పట్ల శ్రద్ధ చూపాలని ఏపీసి విజ్ఞప్తి చేశారు. విభిన్న ప్రతిభావంతుల క్రీడలను ప్రోత్సహించేందుకు వీలైతే ప్రత్యేక ప్రాజెక్టును రూపొందించినట్లు వరప్రసాద్ రావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ అధికారి నర్సింహారెడ్డి, విభిన్న ప్రతిభవంతుల శాఖ ఏడి రసూల్, సమగ్ర శిక్ష ఐడి కోఆర్డినేటర్ శమ, పేర ఒలంపిక్స్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు కార్యక్రమంలో మాట్లాడారు. సమగ్ర శిక్ష సీఎంవో గోపాల్ ,అలెస్కో గోవిందరెడ్డి, ఏ ఎం ఓ చంద్రశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ ఏఎంఓ చంద్రమోహన్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పారా అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి 24 మంది పారా క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో 38 మెడల్స్ సాదిచడం జరిగింది. గోల్డ్ 13, సిల్వర్ 9, బ్రొంజ్ 16 మొత్తం 38.క్రీడా లో మంచి ప్రతిభ కనబరిచి, ఉమ్మడి అనంతపురం జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టారు. ఇందులో జనవరి 9 నుండి 13 వరకు 22 పారా అథ్లెటిక్స్ జాతీయ స్థాయిలో గోవా లో జరుగును అనంతపురం జిల్లా నుండి 3 సెలెక్ట్ అయ్యారు. సాకే బాబు ( ఎఫ్ 56), నీలం పల్లవి(ఎఫ్ 11), నీలం సంజయ్ రెడ్డి (ఎఫ్ 11) వీరు అనంతపురం జిల్లా నుండి పాల్గొంటారు.

## క్రీడల్లో కనపరిచిన స్ఫూర్తిని ముమ్ముందు విధుల్లో కొనసాగించండి

- **జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్- 2023 ముగింపు కార్యక్రమం**
- **ముఖ్య అతిథులుగా అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీల పిలుపు**
- **టగ్ ఆఫ్ వార్ లో విజేతగా నిలిచిన జిల్లా ఎస్పీ టీం**
- **50 మీటర్ల స్పీడ్ వాక్ లో పాల్గొన్న డి.ఐ.జి**
- **జిల్లా ఏ.ఆర్ జట్టుకే ఓవరాల్ ఛాంపియన్ షిప్**



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పోలీసు క్రీడల్లో కనపరిచిన స్ఫూర్తిని ముమ్ముందు విధుల్లో కొనసాగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2023 కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమానికి డి.ఐ.జి, ఎస్పీలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. టగ్ ఆఫ్ వార్, స్పీడ్ వాక్ పోటీలలో పాల్గొని ఆటగాళ్లలో ఉత్తేజం నింపారు. అనంతరం ప్రసంగించారు. క్రీడలు మానసికంగా, శారీరకంగా ఎంతో ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. నిత్యం విధుల్లో బ్యుజీగా ఉన్న పోలీసు సిబ్బంది, అధికారులకు ఈ క్రీడలు పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని అభిప్రాయ పడ్డారు. మూడు రోజుల నుండి ఎలాంటి భేషజాలకు లోనుకాకుండా చిన్న పెద్ద స్థాయి మరచి క్రీడల్లో పాల్గొనడం స్నేహపూర్వక సంబంధాలను ఎంపొందించినట్లవు తుంద న్నారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరు నిబద్ధత కనపరిచారని... ఒక పని కోసం అందరూ కలిసి సమిష్టిగా శ్రమించే తత్వం అలవడుతుందన్నారు. రానున్న మూడు నెలలు సవాళ్లతో కూడుకున్నవని ...దైనందిన పోలీసు విధుల్లో టీం వర్క్ ను కనపరిస్తే మంచి ఫలితాలు సాధించ్చన్నారు. సిబ్బంది మధ్య సమన్వయం పెరిగి విధుల్లో సత్ఫలితాలు సాధించవచ్చని వ్యక్తం చేశారు. పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణ, దేహదారుఢ్యం కలిగి ఉండటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో చేరిన తొలినాళ్లలో నేర్చుకున్న శిక్షణ మర్చిపోకుండా ఉండేలా ఈ కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. జిల్లా పోలీసు శాఖలోని అన్ని విభాగాల సిబ్బంది స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. క్రీడలు, ఆటల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాలలో నిలిచిన జట్లకు మరియు క్రీడాకారులకు డి.ఐ.జి, ఎస్పీల చేతుల మీదుగా పతకాలు, షీల్డులు, మెమొంటోలు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, డీఎస్పీలు ఎం.ఆంథోనప్ప, బి.శ్రీనివాసులు, సీఎం.గంగయ్య, జి.ప్రసాదరెడ్డి, బి.వి. శివారెడ్డి, ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, సి.ఐ లు శివరాముడు, దేవానంద్, శంకర్ రెడ్డి, తిమ్మయ్య, వెంకటేష్ నాయక్, ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, శివప్రసాద్, రమణ, సరోజ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్



పుట్టపర్తి మేజర్ న్యూస్: జిల్లాలోని వివిధ గిరిజన తండాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యం లో బంజారా సేవా సంఘం వచ్చిన వినతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్,డిఆర్ఓ కొండయ్య, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన తండా ప్రజలు ఎక్కువగా ఉన్న మండలాలను గుర్తించి,తాండ ప్రజలకు సురక్షితమైన త్రాగునీటి నీటిసౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు. గిరిజన తండాలలో విద్యుత్ సమస్య ను అధిగమించాలని విద్యుత్ శాఖ అధికార ులను ఆదేశించారు. జిల్లాలో గిరిజన తండాలలో జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ లైట్లు అమర్చాలని ఆదేశించారు. సోమందేపల్లి తాండ ప్రజల భూ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, డిపిఓ విజయ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ సి రషీద్ ఖాన్, విద్యుత్ అధికారి మోసెస్, శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శంకరనారాయణకే పెనుకొండ టికెట్టు కేటాయించాలి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్టును వైకాపా పార్టీ తరపున మాలగుండ్ల శంకర్ నారాయణకు కేటాయించాలని మండల వైకాపా నాయకులు డిమాండ్ చేశారు ఇటీవల పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థిగా ఉషశ్రీచరణ్‌ను అధిష్టానం ప్రకటిస్తున్న వార్తలు రావడం అదే సమయంలో మంత్రి ఉషశ్రీచరణ్ పెనుకొండ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు తెలపడంతో ఆయన అభిమానులు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా భగ్గుమన్నారు. ఈ ప్రకటనను నిరసిస్తు పార్టీ కార్యాలయం నుండి వైఎస్సార్ విగ్రహం నుండి భారీ ర్యాలీని నిర్వహించారు. పెనుకొండ కోట మాలగుండ్ల అడ్డ, శంకర్ నారాయణకే ఎమ్మెల్యే టికెట్టును కేటాయించాలన్న నినాదాలతో హోరెత్తించారు. బొమ్మయ్యగారి క్రాస్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలను తూచ తప్పకుండా ప్రతి పల్లెలో అభివృద్ధి పరిచి ప్రతి కార్యకర్త తన కుటుంబ సభ్యులుగా భావించి వారి సంక్షేమానికి పాటుపడ్డ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పాటుపడ్డారని వారు తెలిపారు. మంత్రి ఉషశ్రీ చరణ్ పోటీ చేస్తే ఆమెను కచ్చితంగా ఓడిస్తామని శపథం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మినరసు, పట్టణ అధ్యక్షులు ధనుంజయరెడ్డి, స్థానిక సర్పంచ్ సరోజా నాగేనాయక్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు శంకర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, మార్కెట్ యార్డు ఉపాధ్యాక్షులు నూరుల్లా, సర్పంచులు రామంజినేయులు, వాసు నాయక్, అశ్వర్థరెడ్డి, ప్రభావతి, ఆదెప్ప, నర్సిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు మిక్షర్ కృష్ణారెడ్డి, గంగంపల్లి నాగభూషణ్‌రెడ్డి, రంగారెడ్డి, వీరనారాయణరెడ్డితో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైకాపా శ్రేణులు


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు


# 16 మంది కౌన్సిలర్ల రాజీనామాలు

- కదిరి నియోజకవర్గం లో అన్ని మండలాల ఎంపీపీలు ఇతర ప్రజాపతినిధులు రాజీనామాలు
- ఎమ్మెల్యే పి వి సిద్ధారెడ్డి కె మళ్లి టికెట్ ఇవ్వాలని ప్రజాపతినిధుల డిమాండ్
- మైనార్టీ అభ్యర్థికి టికెట్ ఇవ్వాలను కుంటే స్థానిక నేతలతో పార్టీ అధిష్టానం చర్చించాలి



**కదిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం రానున్న ఎన్నికలకు సంబంధిం చి అభ్యర్థుల కసరత్తు చేసి అభ్యర్థులు ఎంపిక చేస్తోంది. అందులో భాగంగానే కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డిని ఇటీవల పార్టీ అధిష్టా నం పార్టీ కార్యాలయం పిలిచి రానున్న ఎన్నికల్లో మైనార్టీ అభ్యర్థిని ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన డంపై నియోజక వర్గంలో వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండిపడుతున్నారు. అందులో భాగంగా వైసీపీ కి చెందిన 16 మంది మున్సిపల్ కౌన్సిలర్లు రాజీనామాలు చేసి వాటిని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబుకు శనివారం సాయంత్రం అందజే శారు. ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డికి మద్దతుగా నియోజకవర్గంలోని కదిరి రూరల్ తనకల్లు నల్లచెరువు, గాండ్ల పెంట, ఎంపీ కుంట ,త లుపుల మండలాలకు చెందిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీ టీసీలు, సర్పంచులు సింగిల్ విండో అధ్య క్షులు డైరెక్టర్లు ఆలయ కమిటీ చైర్మన్, నామి నేటెడ్ పోస్టుల డైరె క్టర్లు, అధ్యక్షులు లు ఇతర ప్రజాప్రతినిధులు తమ పదవులకు ఇప్పటికే రాజీనా మాలు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డికి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇవ్వాలని లేని పక్షంలో పార్టీకి కూడా రాజీనామా చేస్తామని పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం వచ్చే ఎన్నికల్లో మైనార్టీ అభ్యర్థులకు టికెట్ కేటాయించాలనుకుంటే ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి తోపాటు ముఖ్య నాయకులు చర్చించి నీకోసం కష్టపడి న వారికి ఎమ్మెల్యే సూచన మేరకు టికెట్ ఇవ్వా లని కౌన్సిలర్లు డిమాం డ్ చేశారు. ఈనాడు పార్టీ కోసం పని చేయని వారికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే నియోజకవర్గం లో పార్టీ ఓటిమి చెందడం ఖాయమని పరోక్షంగా ఆరోపించారు. నియోజకవర్గంలో వైసీపీకి అండగా నిలిచి , పార్టీబలోపేతం చేసిన ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పక్కన పెట్టడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గం లో 208 రోజులపాటు కార్యక్రమాన్ని కొనసాగించి ప్రతి గడపను ఎమ్మెల్యే సిద్ధారెడ్డి సందర్శించి వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీసి ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. అలాంటి ఎమ్మెల్యేకు టికెట్ నిరాకరించడం తమకెంతో ఆవేదన కలిగిస్తోందని వాపో యారు. పార్టీ అధిష్టా నం నిర్వహించిన సర్వేలలో కూడా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మొదటి స్థానంలో ఉన్నారని తెలిపారు. పార్టీలో ఎంతోమంది ముస్లిం మైనార్టీ నాయకులు ఉన్నారని వారిని సైతం అన్యాయం చేస్తూ కొత్తగా వచ్చిన నాయకులకు టికెట్ ఇస్తున్నట్లు అధిష్టానం నిర్ణయించడం ఎంత మాత్రం సబబు అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డికి టికెట్ ఇవ్వాలని, లేనిపక్షంలో మైనార్టీలకు టికెట్ ఇవ్వాలని నిర్ణయిస్తే ఎమ్మెల్యేగా సిద్ధారెడ్డి సూచన మేరకు అభ్యర్థిని ఎంపిక చేస్తే పార్టీ మరోసారి గెలుపొందడం ఖాయ మని పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం మా ఆవేదనను చేసుకోవాలని కౌన్సిలర్లు కోరారు.

## అభివృద్ధి చేశాం కాబట్టే

# ధైర్యంగా జనంలోకి వస్తున్నాం..

- అంతే ధైర్యంతో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి జనంలోకి రాగలరా..
- అధికారం ఉంది కాబట్టి ఆయన జనంలో తిరుగుతున్నారు..
- అధికారం ఉన్నా లేకున్నా జనంలో ఉండేది పరిటాల సునీత మాత్రమే
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల సునీత వ్యాఖ్యలు..

రాప్తాడు, మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం కాబట్టే.. ధైర్యంగా గత ఐదేళ్లుగా జనంలో తిరుగుతున్నామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండల కేంద్రంలో 5వ రోజు పంగల్ రోడ్డు, మైనారిటీ కాలనీలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మినీ మేనిఫెస్టోకు సంబంధించిన పథకాలను వివరించారు. ప్రతి పథకం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ దాని వలన ఎంత లబ్ధి జరుగుతుందన్నది తెలియజేశారు. మహిళలు మెచ్చే విధంగా ఈసారి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో రూపొందించారని ప్రజలకు పరిటాల సునీత తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మహిళా పక్షపాతి అన్నది ఈ మేనిఫెస్టో చూస్తే స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ప్రతి నెల 1500 ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకు వందనం లాంటి కార్యక్రమాలు కేవలం మహిళల కష్టాలను చూసి రూపొందించారని సునీత అన్నారు. రైతులకు ప్రతి ఏడాది పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు అందిస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ఈ పథకాలన్నీ అమలవుతాయని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు రాప్తాడు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందించామని.. అందుకే ఇంత ధైర్యంగా ప్రజల్లోకి వెళున్నామని.. ప్రజలు కూడా అంతే సాదరంగా స్వాగతం పలుకుతున్నారని సునీత అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అధికారం ఉంది కాబట్టి జనంలో తిరుగుతున్నారని లేకపోతే ఆయన అడ్రస్ కూడా ఉండదని సునీత అన్నారు. ఏ ఒక్కరైనా ఆయన పట్ల సానుకూలంగా ఉన్న పరిస్థితి లేదన్నారు. కేవ లం అధికారం ఉందన్న ధైర్యంతోనే ప్రజల్లోకి వస్తున్నారన్నారు. చాలామంది కేసులకు భయపడి ఆ పార్టీలో కొనసాగుతున్నారని లేకుంటే ఈపాటికి ఆ పార్టీ ఎప్పుడో ఖాళీ అయ్యేదని సునీత అన్నారు.



# 'మరలిరాదు ఈ జీవితం' పోస్టర్ల విడుదల



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** ఐడియల్ యూత్ మూవ్మెంట్ (ఐవైఎం) ఆధ్వర్యంలో 'మరలిరాదు ఈ జీవితం' అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్త మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమాన్ని ఈ నెల డిసెంబర్ 29 నుండి జనవరి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక గుంతకల్లు ఆర్టిఓ కార్యాలయంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజా బాబు చేతుల మీదుగా పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. యువతలో నైతిక జాగరణ, అవగాహన కల్పించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరం అని రాజా బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఐవైఎం స్థానిక బాధ్యులు అబ్దుల్ రహిమాన్ మాట్లాడుతూ దేశానికీ వెన్నెముక అయిన యువత డ్రగ్స్, మద్యానికి బానిసలుగా మారి అమూల్యమైన జీవితాలను నిర్వీర్యం చేసుకోడం బాధాకరం అని అన్నారు. జాతీయ నేర గణాంకల నివేదిక (ఎన్.సి.ఆర్.బి) రిపోర్ట్ ప్రకారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం, మద్యపాన వ్యసనం వల్ల 2021 లో రాష్ట్రంలో 8067 ఆత్మహత్యలు నమోదు అయ్యాయని, ఈ జాబితాలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ఆరవ స్థానం లో వుందని, దేశంలో 70-85% మహిళలపై నేరాలు మద్యపానం కారణంగా సంభవిస్తున్నాయన్నారు. 3 కోట్ల 56 లక్షల మంది భారతీయ యువకులు మాదక ద్రవ్యాల వాడకంతో నేరాల పెరుగుదలకు కారకులవుతున్నారని తెలిపారు. మరియు యువత 31 డిసెంబర్ రాత్రి మద్యం సేవించి బైక్ రైడింగ్ చేస్తూ ఆక్సిడెంట్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవైఎం స్థానిక సభ్యులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేంతవరకు ఎంతటికైనా సిద్ధం

**- అంగన్వాడి అసోసియేషన్ సంఘం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గత 19 రోజులుగా తాము తమ న్యాయమైన సమస్యల కోసం సమ్మె చేస్తూ ఉన్నా కూడా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎంతటికైనా సిద్ధము అని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పోతక్క, దీన, మాన్యాలిని దేవి,అనిత, కృష్ణవేణి, భువనేశ్వరి లలిత తెలిపారు. ఈ సందర్భంగా సమ్మెలో భాగంగా 19వ రోజున రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని సచివాలయాల వద్ద నిరసనను తెలియజేసి డిమాండ్తో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు అంగన్వాడీ కార్యకర్తలుగా తాము నిరంతరం శ్రమిస్తున్నామని, అటువంటి మా విషయములో కనికరం లేకుండా కక్ష సాధింపులు చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి:: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ముందు బాగాన గత కొన్ని రోజులుగా మున్సిపల్ కార్మికుల సమస్యల కొరకు సమ్మెను నిర్వహిస్తున్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్యక్రమాలు గత 5 రోజులుగా వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టిన కూడా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని సంఘం నాయకులు పేర్కొన్నారు. వీరి సమ్మెకు సిఐటియు నాయకులు మద్దతు పలికారు. నల్ల బట్టలు వేసుకుని కార్మికులు తమ నిరసనను తెలిపారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినా కూడా మా డిమాండ్లను తీర్చలేకపోవడం ఎంతో బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్ తోపాటు పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శివరామిరెడ్డిని పరామర్శించిన జూపూడి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డిని తన స్వగృహంలో కలిసిన ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్ ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. శనివారం అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా వచ్చిన ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి సహచర మిత్రుడు జూపూడి ప్రభాకర్ ఆయన స్వగృహానికి వచ్చి ఎమ్మెల్యే సతీమణి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శాసనమండలి సభ్యులు శివరామిరెడ్డిని, ఆయన తనయుడు వై భీమిరెడ్డిని ఆత్మీయంగా పలకరించి వారిని ఓదార్చి వారిలో మైనో ధైర్యం కల్పించారు. ఉమాదేవమ్మ ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని కోరుతూ జూపూడి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఉమాదేవమ్మ జ్ఞాపకాలను వారి కుటుంబ సభ్యులతో కలిసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మాజీ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, కనేకల్ సింగిల్ విండో ప్రెసిడెంట్ తిమ్మప్ప, ఉరవకొండ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు నేరమెట్ల తిప్పారెడ్డి, జరుట్ల రాంపురం సర్పంచ్ తిరుపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ ఏర్పాటుపై

# అధికారుల తీరు బాధాకరం

**-తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి**

**- సిపిఎం మండల కార్యదర్శి ఎన్ లోకేష్ డిమాండ్**




**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** డి హిరేహల్ మండల పరిధిలో లింగమ్మనపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ముస్తాక్ హుస్సేన్ బిల్డింగ్ స్టోన్ అండ్ రోడ్ మెటీరియల్ క్వారీ ఏర్పాటుపై రెవిన్యూ అధికారులు మరియు పర్యావరణ శాఖ అధికారులు చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజాభిప్రాయంలో ఆ ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఉన్న గ్రామాలలోని రైతులు ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా, ఇది ఎలా ప్రజాభిప్రాయ సేకరణ అవుతుందో సమాధానం చెప్పాలని సిపిఎం ప్రశ్నిస్తున్నది. కనీసం ప్రజాభిప్రాయంపై రైతులకు ప్రజలకు సమాచారం ఇవ్వకుండా తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం సరైనది కాదు. ఒకవైపు ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఆయా గ్రామాల లోని రైతులు, ప్రజలు వ్యతిరేకిస్తుంటే అధికారులు మాత్రం ఫ్యాక్టరీ యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం ఎంతవరకు సమంజసం అని సిపిఎం ప్రశ్నిస్తున్నది. ఫ్యాక్టరీ ఏర్పాటు సమయంలో ఆ ఫ్యాక్టరీ చుట్టుగల గ్రామాల్లోని ప్రజలు రైతులు వారి యొక్క సలహాలు సూచనలను ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం క్వారీ యాజమాన్యం చెప్పిన మాటలకు అంగీకరించి అధికారులు ఈ రకంగా ప్రజల ఆరోగ్యాలతో రైతులు పండించే పంటలతో చెలగాటమాడటం సరైనది కాదు. ఇప్పటికైనా రెవెన్యూ మరియు ఆయా శాఖల అధికారులు స్పందించి ఈ క్వారీ ఏర్పాటుపై మరో సారీ వారి చుట్టూ ఉన్న గ్రామాలలోని ప్రజలు రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించి వారి యొక్క సలహాలు సూచనలను వినాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలోని రైతులను ప్రజలను కలుపుకొని క్వారీ ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకీ సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ అత్యంత వైభవంగా భాజభజంత్రీల నడుమ వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహ స్వామి మూలమూర్తికి విశేష పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాలతో అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు తీర్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఉత్సవమూర్తులను ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. నరసింహ స్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనంతరం భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం వద్ద కొలువు తీర్చారు. స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిరంలోని అక్షింతలు ఊరేగింపు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో శనివారం అయోధ్య రామ మందిరంలో ఉన్న అక్షంతలు మండల కేంద్రానికి చేరుకున్నాయి. ఇందుకు మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం వారు బిజెపి వారు మరియు భక్తులు మహిళలు భారీ ఎత్తున పాల్గొని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. తొలుత రామాలయం వద్ద నుంచి చింత వనం ఆంజనేయస్వామి ఆలయం మీదగా సీతారాముల వారి ఉత్సవ విగ్రహాలు ఒక ట్రాక్టర్ పై ఉంచి పురవీధుల గుండా ఊరేగిస్తూ భక్తి పాటలు ఆలపించారు. జై రామజన్మభూమి అంటూ నినాదాలు చేశారు. అనంతరం చింతవరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అక్షింతలను వచ్చే నెల 22వ తారీకు లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద భక్తులకు పంపిణీ చేయడం జరుగుతుందని అక్షింతలు ఇంటిలో ఉంచడం వల్ల శుభ పరిణామమని వారు తెలిపారు.

# ఉండబండ వీరభద్ర స్వామి ఆలయంలో 3న బహిరంగ వేలం

**- ఆలయ అధికారి సాకే రమేష్ బాబు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామం శ్రీ ఉండబండ వీరభద్ర స్వామి ఆలయంలో జనవరి 3న బుధవారం ఉదయం 11 గంటలకు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. శనివారం ఆలయ అధికారి సాకే రమేష్ బాబు విలేకరులతో మాట్లాడుతూ ఉండబండ వీరభద్ర స్వామి ఆలయంలో జరిపే వివాహాలు, శుభకార్యాలకు వంట పాత్రలు తదితర సప్లయర్స్ సామాన్లు బాడుగకు ఇచ్చుకునే హక్కు, టెంకాయలు, పూల హారాలు, విడిపూలతోపాటు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు కోసం బహిరంగ వేలం జరుగుతున్నట్లు చెప్పారు. సంబంధిత వేలానికి కాలపరిమితి ఒక ఏడాది పాటు ఉంటుందని వెల్లడించారు. రూ.50వేలు ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని, హిందూమతస్తుల కు మాత్రమే వేలంలో పాల్గొనే వేసులుబాటు ఉన్నట్లు గుర్తు చేశారు. గతంలో బకాయి పడ్డ పాటదారులు వేలాల్లో పాల్గొనే అవకాశం లేదని ఆలయ అధికారి సాకే రమేష్ బాబు వెల్లడించారు.

# కరెంట్ లైన్ లాగించమని తలారి రంగయ్యకు విజ్ఞప్తి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్యకు పేదలు నివసిస్తున్న భగత్ సింగ్ కాలనీకి ఎంపీ ఫండ్స్ ద్వారా కరెంట్ లైన్ లాగించమని కోరడం జరిగినది. అందుకు వారు వెంటనే స్పందించి నా ఫండ్స్ ద్వారా భగత్ సింగ్ కాలనీకి కరెంటు లైన్ లాగించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు దేవేంద్ర, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, కమిటీ సభ్యులు భాష, జానయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు అందించిన నరసింహారెడ్డి

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి కదిరి పట్టణానికి నరసిం హారెడ్డి భార్య సరో జమ్మ ( టీచర్) వర్ధంతి సందర్భంగా పది వేల రూపాయలు విలు వచేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా



నరసింహారెడ్డి మాట్లాడుతూ మారు మూల ప్రాంతమైన మండలంలో వృద్ధా శ్రమం ఏర్పాటు చేయడం అభినం దనీయమన్నారు. వృద్ధాశ్రమ అధ్య క్షురాలు అరుణ జ్యోతి వృద్ధులకు సేవ చేస్తున్న తీరు చూస్తే ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన తెలి పారు. ఆశ్రమ నిర్వా హకురాలు అరుణ జ్యోతి చేస్తున్న సేవలు అమోఘమని అయన ప్రశంసించారు.భవిష్యత్తులో వృద్ధాశ్రమానికి మా వంతు సహాయ సహకారాలు, ఎల్లప్పు డూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వహకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ నరసింహారెడ్డి భార్య సరోజమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆశ్రమ నిర్వాహకురాలు అరు ణజ్యోతి తో పాటు, ఆశ్రమంలోని వృద్ధులు ప్రార్థించారు. వృద్ధా శ్రమానికి సహాయ సహకారాలు అందిం చిన నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు కు ఆశ్రమ నిర్వాహకు రాలు అరుణ జ్యోతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శనివారం ప్రిన్సిపాల్ సర్ఫరాజ్ ఖాన్ అధ్యక్షతన ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉపాధ్యా యులు మధ్య పెద్ద కేకలు కట్ చేసి విద్యా ర్థులకు పంచిపెటారు. నూతన సంవత్సరం సందర్భం



గా పాఠశాలను అలంకర ణ గావించి విద్యార్థుల మధ్య సందడి నెలకొంది. విద్యార్థుల ఆట,పాటల మధ్య నిర్వహించారు నిర్వహించారు. రానున్న నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబం, ప్రతి విద్యార్థి సంతోషాలతో ఉండాలని, విద్యార్థు లంతా మరింతగా విద్య లో రాణించాలని కోరారు. కార్యక్ర మంలో విద్యార్థుల కార్య క్రమంలో విద్యా ర్థులతో పాటు తల్లి దండ్రులు పాల్గొని సం దడి చేశారు. కార్య క్రమంలో ఏ ఓ జక్రియా, ఏ జి యం రమేష్ శాబు, వైస్ ప్రిన్సిపాల్ హరిత, ఆర్ ఐ సుదారక్, రెడ్డి, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులుగా బంగి శివ ఎన్నిక

రాయదుర్గం టౌన్ న్యూస్ : అనంతపురం ఉత్తర ప్రాంత ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా ఉన్న రాయదుర్గం పట్టణానికి చెందిన బంగి శివ ను ఈనెల 27,28,29తేదీలలో కాకినాడ పట్టణంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ 24వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్షులు విపి సాను, మరియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రసన్న, అశోక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓతురు పరమేష్ ల ఆధ్వర్యంలో బంగి శివ ను రాష్ట్ర కమిటీ సభ్యులుగాఏకగ్రీవంగా ఎన్నుకోబడడం జరిగింది. ఈ సందర్భంగా బంగి శివ మాట్లాడుతూ, ఎస్ఎఫ్ఐ



కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర కమిటీ సభ్యుడి స్థాయి వరకు ఎదిగేందుకు సహకరించి నటువంటి జిల్లా సిపిఎం కార్యదర్శి కి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వానికి, రాయదుర్గం పట్టణ సిపిఎం నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని బంగి శివ తెలిపారు. రాయదుర్గం పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు అనుసరిస్తున్న విద్యా విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలను కొనసాగిస్తానని, రాయదుర్గం ప్రాంతంలో రానున్న రోజుల్లో ఎస్ఎఫ్ఐ సంఘాన్ని బలోపేతం చేయడానికి , ప్రభుత్వ విద్యను కాపాడుకోవడం కోసం, విద్యార్థి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాలుగా రాజీలేని పోరాటాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని తెలిపారు.

## పిఆర్కె జూనియర్ కాలేజీ విద్యార్థుల ఫేర్వెల్ డే

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని మూడో రోడ్డు లో పి ఆర్ కే జూనియర్ కళాశాల విద్యార్థుల ఫేర్వెల్ డే శనివారం స్థానిక వినాయక ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మానసా దేవి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు సినిమా పాటలకు డాన్సులతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేబీ శేఖర్ విద్యార్థులకు విద్యపరంగా కెరీర్ ఎలా ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని అంశాలపై వివరించారు.



## ప్రభుత్వం హామీ ఇచ్చి మా నెత్తిపై శఠగోపం పెట్టింది

### – కలెక్టరేట్ ఎదుట 11వ రోజు సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు తమను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక వైసిపి ప్రభుత్వం మాపై శఠగోపం పెట్టిందని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా జేఏసీ చైర్మన్ విజయ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు శనివారం 11వ రోజు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ నెత్తి మీద మా నెత్తిపై శఠగోపం పెట్టుకుని నిరసన తెలియచేశారు. సమ్మెకు అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి , ఉరవకొండ ,విడపనకల్లు, వజ్రకరుర్, యూ టి ఎఫ్ నాయకులు. నార్పల ,కుందుర్పి ఎపిటీఫ్ నాయకులు ఎస్సీ ఎస్టీ సంఘ నాయకులు సా హరి , టి పి రామన్న మద్దతు తెలియ చేశారు. పదకొండవ రోజున జిల్లావ్యాప్తంగా కేజీబీవీ ఉద్యోగులు, ఎంఆర్సి కార్యాలయాలు మూసివేసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, మండల లెవెల్ అకౌంటెంట్లు, సి ఆర్ పి లు, మెసెంజర్ లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు , ఐఆర్టీలు, సైట్ ఇంజనీర్లు, డిపిఓ సిబ్బంది మరియు కేజీబీవీ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు ఈ



కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు విష్ణు,బసవరాజు, రామకృష్ణ , సిఆర్పి నాయకులు బస్సమ్మ, శంకర్,జల జాక్షి,ఎం ఐ ఎస్ నాయకులు సుగుణ, దాదా వలి,మండల్ లెవెల్ అకౌంటెంట్ సూర్య నారాయణ , సైట్ ఇంజనీర్లు నరేంద్ర ,వెంకటేష్ , మెసెంజర్ రాజ శేఖర్ ,కేజీబీవీ ఉద్యోగులు భారతి ,నస్రీన్ ,నాగమణి,జయమ్మ , రాజేశ్వరి రత్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంతో పోటీ పడండి

### – అనంతకు చెందిన డాక్టర్ మురళీకృష్ణ అందరికీ స్ఫూర్తి
### – జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంత కు చెందిన వారు ప్రపంచం తో పోటీ పడాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. నగరం లోని స్థానిక మాసినేని గ్రాండ్ లో శనివారం ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ యజమాని డాక్టర్ కుంచపు మురళీకృష్ణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగర డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్ రెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురాం, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత కు చెందిన వ్యక్తి తన కష్టం తో ఉన్నత స్థాయికి ఎదగడం చాలా గర్వకారణమని కొనియాడారు. ఆయన తన కష్టం తో జాతీయ స్థాయి లో 5 అవార్డులను దక్కించుకోవడం జిల్లా కే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. మరిన్ని అవార్డులను దక్కించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ బ్రాండీజ్ బిజ్ ల్యాబ్స్



అనే కంపెనీ ద్వారా తనకు ఈ అవార్డ్స్ దక్కాయని తెలిపారు. తాను ఈ స్థాయి కి చేరడానికి తన తల్లదండ్రులు, తన జీవిత భాగస్వామి ప్రోత్సాహం ఎనలేనిది తెలిపారు. వారి ప్రోత్సాహం తోనే తాను ఈ స్థాయికి ఎదగడం జరిగిందన్నారు. ఈ ఏడాది తమ కంపెనీ చేసిన అభ్యున్నతికి 5 అవార్డులు సాధించడం చాలా ప్రాముఖ్యతను కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. అనంత అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. తాను పుట్టి పెరిగిన ఊరును ఎప్పటికీ గుర్తుంచుకునేలా చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### – సందడి చేసిన చిన్నారులు

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఏ టీ పీ–7 బ్రాంచ్ లో ప్రిన్సిపల్ పర్వీన్ మేడం అధ్యక్షతన ఆంగ్ల సంవత్సరాది వేడుకలు శనివారం జరిగాయి. దీనికి ముఖ్యఅతిథిగా ఏజీఎం సుబ్బారెడ్డి వచ్చారు. పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లలు,అధ్యాపకుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు. వారిని ఉత్తేజపరుస్తూ ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమలో ఉన్న చెడుని వదిలి తోటి వారితో మంచిగా ఉండాలని కోరుకున్నారు. అలాగే ప్రతి ఒక్కరూ




తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం కృషి చేసి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రమోహన్, ప్రైమరీ ఇంచార్జ్ మాధవి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి కోమలి, పాఠశాల సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నేరమెట్ల యల్లన్న నియామకం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నూతనంగా ఏర్పాటైన అనంతపురం జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీలో సభ్యులుగా నెరమట్ల యల్లన్న నియమితులయ్యారు. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ ఫోరం జిల్లా అధ్యక్షులుగా యల్లన్న పనిచేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా దళిత ఉద్యమంలో పాల్గొంటూ ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడారు. బాధితులకు న్యాయం జరిగేలా నిందితులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయించేందుకు ఎంతో కృషి చేశారు. ఎస్కే యూనివర్సిటీలో సోషల్ వర్క్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ , లా డిగ్రీ పూర్తి చేశారు. వీటితో పాటు ఉరవకొండ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తాగుతున్న సమస్య పరిష్కారం కోసం ఆ డ్యూటీ సంస్థ దృష్టికి తీసుకెళ్లి ఉచితంగా మోటారు ఇప్పించారు. కురుగుంట అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సిఎస్ఆర్ ప్రోగ్రాం కింద రెండు లక్షల పదివేలు నిధులు మంజూరు చేయించడానికి తనవంతుగా కృషి చేశారు. భవిష్యత్తులో కూడా మానిటరింగ్ కమిటీ సభ్యునిగా జిల్లాలో ఎస్సీ ఎస్టీ ప్రజల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



## ఆపస్ 2024 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) అనంతపురం జిల్లా 2024 డైరీ, క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజు, ఏడి కృష్ణయ్య శనివారం నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అపస్ రాష్ట్ర గౌరవ సలహాదారులు టి.వెంకటేశ్వర ప్రసాద్ ,రాష్ట్ర కార్యదర్శి బి. రాజేంద్రప్రసాద్ సీనియర్ నాయకులు భాస్కరయ్య అనంతపురం అధ్యక్షురాలు శ్రీమతి కళ్యాణి ,ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ , రమేష్ ,వెంకటేశులు , వరదరాజులు,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణలో పోలీసుల పనితీరు భేష్!!

- జిల్లా పోలీసుల సమర్ధ విధులు... ప్రజలకు మెరుగైన సేవలు... నేరాలు తగ్గుదల
- పక్కాగా శాంతి భద్రతల పరిరక్షణ... నేరాల నియంత్రణ
- సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం... దేశ సరిహద్దుల్లో అనంత పోలీసుల మార్క్
- సైబర్ నేరాలలో కింగ్ పిన్ అయిన అనయతుల్లాను జమ్ము కాశ్మీర్ లో అరెస్టు చేసిన జిల్లా పోలీసు బృందాలు
- హత్యలు, హత్యాయత్నాలు, దోపిడీలు, దొంగతనాలు, కిడ్నాప్ లు, రోడ్డు ప్రమాదాల తగ్గుదల
- జిల్లా వ్యాప్తంగా ముగ్గురిపై పి.డి యాక్టు కేసులు... 11 మంది మట్కారాయుళ్లపై జిల్లా బహిష్కరణ వేటు
- ప్రజలు పోగొట్టుకున్న సొత్తు ముట్టజెప్పడంలో జవాబుదారీగా పని చేసిన జిల్లా పోలీసులు
- మహిళలు, పిల్లలు, ఎస్సీ ఎస్టీలపై నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి - జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమానికి పెద్ద పీట వేసిన జిల్లా ఎస్పీ
- 2024లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రణాళికలు సిద్ధం
- 2023 లో జరిగిన నేరాలు, రికవరీల గణాంకాలు, పోలీసుల పని తీరును మీడియాకు వివరించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్**

దేహ సంబంధిత నేరాలు 2022 సంవత్సరంలో హత్యలు, హత్యాయత్నాలు, రైటింగ్, కిడ్నాప్, హర్ట్ కేసులు కలిపి 1062 నమోదు కాగా.... 2023 లో 915 మాత్రమే జరిగాయి. ఇందులో హత్యలు 19 శాతం, హత్యాయత్నాలు 19 శాతం, రైటింగ్స్ 61 శాతం, కిడ్నాప్ లు 26 శాతం, హర్ట్ కేసులు 11 శాతం తగ్గాయి. సమిష్టి కృషితో యు.ఐ ( అండర్ ఇన్వెస్టిగేషన్ ) కేసుల పెండెన్సీ తగ్గింపు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. కేసుల దర్యాప్తు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమిష్టిగా కృషి చేయడం వల్ల యు.ఐ కేసుల పెండెన్సీ 32 శాతం తగ్గించగలిగారు. గత సంవత్సరం 5,895 యు.ఐ కేసులు ఉండగా వీటిలో 1901 తగ్గించారు. ముమ్ముందు ఇంకా తగ్గించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రాపర్టీ క్రైం 15 శాతం తగ్గింపు : గత ఏడాది డెకాయిటీ, రాబరీ, పగలు మరియు రాత్రి దొంగతనాలు, సాధారణ దొంగతనాలు కలిపి జిల్లాలో 577 కేసులు నమోదు కాగా 491 నేరాలు జరిగాయి. 15 శాతం తగ్గాయన్నారు. ప్రజల పోగొట్టుకున్న సొమ్ము రికవరీలోను జవాబుదారీతనం పెరిగిందన్నారు. 2022 లో జరిగిన చోరీ సొత్తులో రూ.3,71,89,003/- రికవరీ చేయగా ఈ ఏడాది రూ. 7,00,45,618/- రికవరీ చేసి జవాబుదారీగా ప్రజలకు అప్పగించారు. సిసిఎస్ టీం బాగా పని చేసింది. గుంతకల్లులో జరిగిన చోరీలో మహరాష్ట్రకు వెళ్లి కీలకమైన గ్యాంగును అరెస్టు చేశారు. రాప్తాడు, గార్లదిన్నె పోలీసు స్టేషన్ల పరిధిలో వేర్వేరుగా జరిగిన రెండు డెకాయిట్లలో రూ. కోట్లలో రికవరీ చేసి నిందితులందర్నీ అరెస్టు చేశామన్నారు. ఫోక్సో కేసులు 3 శాతం తగ్గింపు : మహిళలకు సంబంధించిన నేరాలు స్వల్పంగా పెరిగినా ఫోక్సో కేసులు మాత్రం 3 శాతం తగ్గాయి. మహిళా సంబంధిత నేరాలు స్వల్పంగా పెరగడానికి తక్షణమే స్పందించి కేసులు కడుతున్నారు. వరకట్న వేధింపులు, గృహహింస కేసులు ఈ ఏడాది 43 శాతం పెరగడం కూడా కారణమే. ఎస్సీ ఎస్టీల నేరాలు, ఫోక్సో కేసులు కలిపి గత ఏడాది 119 నమోదు కాగా ఈ ఏడాది 123 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. గత ఏడాదితో పోల్చితే రోడ్డు ప్రమాదాలు 2 శాతం తగ్గుదల : ఫ్యాటల్ మరియు నాన్ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదాలు గత ఏడాది 540 జరుగుగా ఈ ఏడాది 529 చోటు చేసుకున్నాయన్నారు. వైట్ కాలర్ నేరాలు 28 శాతం తగ్గేలా చర్యలు: చీటింగ్ లు,క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ , ఫేక్ కరెన్సీ,సైబర్ నేరాలు 2022 లో497 కేసులు జరుగగా 2023 లో 360 కేసులు నమోదయ్యాయి. వీటిల్లో చీటింగ్ కేసులు,సైబర్ నేరాలు బాగా తగ్గాయి. ఫేక్ కరెన్సీ కేసులు రిపోర్టు కాలేదన్నారు. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి తీవ్ర కృషి : గత ఏడాది తరహానే ఈ సంవత్సరం కూడా లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి పోలీసులు తీవ్ర కృషి చేశారు. గత ఏడాది యు.ఐ, పి.టి మరియు పెట్టీ కేసులు 28,023 పరిష్కారం కాగా ఈ ఏడాది 26,868 కేసులు పరిష్కారం అయ్యేలా విధులు నిర్వర్తించారన్నారు. రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రయారిటీ పీటీ కేసుల విధానాన్ని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు సమర్థవంతంగా అమలు చేసి సంచలనాత్మక గ్రేవ్ %ం% ఫోక్సో కేసులలో శిక్ష పడేవిధంగా కృషి చేశారు. ( మొత్తం 13 కేసులు ) వీటిలో 05 కేసుల్లో యావజ్జీవ కారాగార శిక్ష, ఒక కేసులో 10 సంవత్సరాల కారాగార శిక్ష పడేలా సమన్వయంతో పని చేయడం విశేషం. ఈ ఏడాది కన్విక్షన్ రేట్ 65 శాతం గా ఉంది. గత ఏడాదికి ఇది రెట్టింపు పురోగతి సాధించామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ఎన్ డీ పీ ఎస్ కేసులు, గుట్కా, గేమింగ్ యాక్టు కేసులు 2022 లో 2,586 రిపోర్ట్ కాగా 2023 లో 2,542 కేసులు నమోదయ్యాయన్నారు. జిల్లా స్పెషల్ బ్రాంచి విభాగం మెరుగైన పనితీరు తో ఈ ఏడాది జిల్లా స్పెషల్ బ్రాంచి సిబ్బంది 17,436 పాసుపోర్టులు, 991 జాబ్, 23 పోలీస్ సర్టిఫికెట్లు మరియు 1389 ఫారినర్స్ సర్వీస్ దరఖాస్తులను పారదర్శకంగా వెరిఫికేషన్ చేశారు. బాగా పని చేశారన్నారు.

డయల్ - 100 కాల్స్ కు తక్షణ స్పందన : ఈ ఏడాది డయల్ - 100 కు వచ్చిన కాల్స్ 20,948 కు జిల్లా పోలీస్ సిబ్బంది నిర్ణీత సమయంలో ఘటనా స్థలాలకు వెళ్లి చర్యలు తీసుకున్నారు. వీటిల్లో 511 కేసులు కూడా నమోదు చేశారు. డయల్- 100, బ్లూకోల్ట్స్ బృందాలతో బాధిత ప్రజలు సకాలంలో ఊరట పొందారు. రక్షక్, దిశ పెట్రోలింగ్, హైవే పెట్రోలింగ్ బృందాలను వాడుతున్నాము అని తెలిపారు. స్పందన కార్యక్రమానికి మంచి స్పందన : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్పందన కార్యక్రమానికి జిల్లాలో మంచి స్పందన లభించింది. గత ఏడాది కంటే పిటీషన్లు అధికంగా వచ్చాయి. గత ఏడాది ధడిపిఓ స్పందనకు 5,944 పిటీషన్లు రాగా ఈ ఏడాది 6,061 పిటీషన్లు వచ్చాయి. స్పందన పోర్టల్ కు గత ఏడాది 757 పిటీషన్లు రాగా ఈసారి 933 అందజేశారు. దాదాపుగా వీటికి పరిష్కారం చూపారన్నారు.



### దిశా, మహిళా సంబంధిత నేరాలపై పటిష్ట చర్యలు

జిల్లా వ్యాప్తంగా దిశా యాప్ ను 5,91,143 మంది మహిళల చేత రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. మహిళా పోలీసులను సమన్వయం చేసుకుని విద్యా సంస్థలు, గ్రామాలలో మహిళా రక్షణ చట్టాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై 14,854 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల ఫిర్యాదుల మేరకు దిశ పోలీసు స్టేషన్లో ఈ ఏడాది 114 కేసులు నమోదు చేశారన్నారు. జిల్లాలో మహిళా పోలీసుల పని తీరు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో మొత్తం 628 మంది మహిళా పోలీసులు పని చేస్తున్నారు. వీరి నుండీ 1494 పిటీషన్లు, సమాచారాలు సేకరించారు. ఇందులో 695 ఓపెన్ డ్రింకింగ్, 59 ఈవ్ టీజింగ్, 290 లిక్కర్ అక్రమ విక్రయాలు, 80 గ్యాంబ్లింగ్ , 91 మట్కా, 14 గంజాయి, 141 కుటుంబ వివాదాలు, 54 భూవివాదాలు, 16 ఆర్థిక వివాదాలు, 100 మంది స్కూలు డ్రాప్ అవుట్స్ స్కూలులో చేర్పించడం, 22 బాల్య వివాహాలు, ముగ్గురు బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకునేలా సేవలు అందించారన్నారు.

### ఈ ఏడాది ఎన్ సీ ఆర్ పీ విభాగంలో నమోదైన ఫిర్యాదులు... రూ. 9 కోట్ల రికవరీ

ఎన్ సీ ఆర్ పీ పోర్టల్ లో 3,542 ఫిర్యాదులు నమోదు కాగా ఇందులో 2,746 ఫిర్యాదులకు పరిష్కారం చూపారు. మిగితా వాటిలో 719 ఫిర్యాదులు ప్రాసెస్ లో ఉన్నాయి. అంతేకాకుండా 17 కేసులు కూడా ఈ ఫిర్యాదులు ఆధారంగా కేసులు నమోదు చేశారు. రూ. 68,09,996/- అమౌంటును ఫ్రీజ్ చేయించామన్నారు.

ఎన్ సీ ఆర్ పీ పోర్టల్ లో 1317 ఫిర్యాదులు నమోదు కాగా 1121 ఫిర్యాదులు పరిష్కరించారు. 196 ఫిర్యాదులు విచారణ దశలో ఉన్నాయి. బాధితులు మొత్తం రూ. 1,95,46,744/- మోసపోయారు. ఇందులో రూ. 1,66,14,732/- బాధితులకు తిరిగి అందేలా పోలీసులు కృషి చేశారు. మిగితా అమౌంటు రూ. 29,32,011/- బ్యాంకు ప్రాసెస్ లో ఉందన్నారు.

సైబర్ నేరగాళ్ల ముఠా నాయకుడు, సైబర్ క్రైంలో కింగ్ పిన్ అయినటువంటి అనయతుల్లా ఏ పర్వాన్ ను జమ్ము కాశ్మీర్ ప్రాంతంలో జిల్లా స్పెషల్ బృందాలు అరెస్టు చేయడం విశేషం. ఎన్ సీ ఆర్ పీ పోర్టల్ లో సదరు ముఠాకు సంబంధించిన సైబర్ 1550 ఫిర్యాదులు దేశవ్యాప్తంగా అందాయి. సుమారు రూ. 350 కోట్లు లావా దేవీలు జరిగి ఉండవచ్చని అంచనా ..రూ. 14.72 లక్షల డబ్బును జిల్లా పోలీసులు ఫ్రీజ్ చేయించారన్నారు. అంతేకాకుండా అధికారుల పేరున సైబర్ నేరగాళ్లు చేసిన మోసాలపై గుంతకల్లు టూటౌన్ మరియు అనంతపురం ఒన్ టౌన్ లలో కేసులు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. జార?ండ్ నుండీ మరో గ్యాంగును పట్టుకొచ్చారు అని తెలిపారు.

ప్రజలు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు చాట్ బాట్/ సీ ఈ ఐ ఆర్ వల ద్వారా రూ. 13.57 కోట్ల విలువ చేసే 8,063 మొబైల్ ఫోన్లను బాధిత ప్రజలకు అప్పగించారు. ఇందులో అనంతపురం జిల్లా ప్రజలకు 4,559.... ఇతర జిల్లాల ప్రజలకు 3,251... ఇతర రాష్ట్రాల ప్రజలకు 253 మొబైల్ ఫోన్లు అందజేశారు. గుత్తి, ఇటుకలపల్లి పోలీసులు వేర్వేరుగా 2 తుపాకులు పట్టుకున్నారు. జిల్లా స్పెషల్ టీంలు పని చేస్తున్నాయి. అక్రమంగా రైస్ రవాణా చేసే ముగ్గురిపై పిడి యాక్టులు, మట్కాకు సంబంధించి 11 మందిపై జిల్లా బహిష్కరణ వేటు వేశారన్నారు. జిల్లాలో కేసులు తగ్గుదల : జిల్లాలో ఈ ఏడాది దాదాపుగా అన్ని రకాల నేరాలు తగ్గాయి. 2022 సంవత్సరంతో పోల్చితే 2023 లో 2 శాతం తక్కువగానే రిపోర్ట్ అయ్యాయి. గత ఏడాది ఐపిసి, ఎస్ ఎల్ ఎల్ , సీఆర్ పీసి, మిస్సింగు కేసులు 8,763 నమోదు కాగా ఈ ఏడాది 8,599 నమోదు అయ్యాయన్నారు.

### అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీలకు డిజిపి కమాండేషన్ డిస్క్ అవార్డులు

అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి మరియు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ప్రతిష్టాత్మకమైన డిజిపి కమాండేషన్ డిస్క్ అవార్డులు అందుకున్నారు. అనంతపురం రేంజ్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రశాంత నిర్వహణ, కన్విక్షన్ బెస్ట్ పోలీసింగ్, తదితర విభాగాలలో డి.ఐ.జి ఉత్తమ ప్రతిభ కనబరిచడం...శాంతిభద్రతల పరిరక్షణ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, దిశ కేసుల్లో వేగంగా స్పందించి పరిష్కారం చూపడం, తదితర విభాగాలలో ఎస్పీ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గుర్తించి ఈ పతకాలు అందజేశారు.

**జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమ చర్యలు : జిల్లా స్పోర్ట్స్, గేమ్స్ మీట్ - 2023 నిర్వహణ...**

జిల్లా పోలీసు యూనిట్ ఆసుపత్రికి రూ. 4 లక్షల విలువ చేసే సుగర్ వ్యాధి పరీక్ష, లివర్ %ం% కిడ్నీ ఫంక్షనింగ్ టెస్ట్ ,లిఫిడ్ ప్రొఫైల్ మరియు సిబిపి పరీక్షలు నిర్వహించే నూతన యంత్ర పరికరాలు అందజేశామన్నారు. జిల్లా పోలీసు సిబ్బంది ఆరోగ్యం మెరుగుదలపై ప్రత్యేక దృష్టి...జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహణ... ఇసిజి, 2 డి ఎకో టెస్టులు చేపట్టి గుండె జబ్బులు నిర్ధారణ... ఈ శిబిరంలో పాల్గొని చెక్ చేయించుకున్న జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీలు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలోని సిబ్బందికి యోగా నిర్వహణ. సుశిక్షితులైన సిబ్బందిచే జిల్లా పోలీసు పరేడ్ మైదానం నుండీ జూమ్ ద్వారా జిల్లాలోని పోలీసు సిబ్బందికి యోగాపై ప్రాక్టీస్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి సంకల్పంతో జిల్లాలోని పోలీసు పిల్లల విద్య ప్రోత్సాహంలో భాగంగా ప్రతిభా పురస్కరాలు ( మెరిట్ స్కాలర్ షిప్పులు) అందజేత...**

జిల్లా ఎస్పీ కే కే ఎన్ అన్బురాజన్ కూడా మంచి మార్కులు సాధించిన 71 మంది పోలీసు పిల్లలకు రూ. 4,39,500/- ల విలువ చేసే చెక్కులు అందజేశారు. జిల్లా పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగుదల కోసం స్థానికంగా ఉన్న జిమ్ ను పునరుద్ధరించారు. ట్రెడ్ మిల్ యంత్రాలు, క్రాస్ ట్రైనర్, స్పిన్ బైకు, తదితరాలను నూతనంగా ఏర్పాటు చేశారు.

### జిల్లా పోలీసులు, సెబ్ పోలీసుల సంయుక్త పని తీరు..

జిల్లా పోలీసులు మరియు సెబ్ విభాగం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి కర్నాటక లిక్కర్, నాటు సారా, తదితర అక్రమాలకు అడ్డుకట్ట వేశారు. ఈ ఏడాది మొత్తం 1,567 కేసులు నమోదు చేసి 1,695 మందిని అరెస్టు చేశారు. ఐ.ఎం.ఎల్ 53,225 పాకెట్లు, బీర్ బాటిళ్లు 148, నాటు సారా 2,605 లీటర్లు, రూ. 1,95,58,227/- నగదు, 454 సెల్ ఫోన్లు, 44.256 ల గంజాయి, 1,813 టన్నుల ఇసుక, 358 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం ఊట 40,110 లీటర్లు ధ్వంసం చేశారు. 1949 మందిని బౌండోవర్ చేశారు. పి.డి యాక్టు కింద ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. 08 మందిని జిల్లా బహిష్కరణ చేశారు.

1219 కేసులలో రూ.51.05 లక్షల విలువ చేసే పట్టుబడిన ఐ.డి, డిపిఎల్, ఎన్ డి పి ఎల్ లిక్కర్ ను జిల్లా పోలీసులు , సెబ్ పోలీసులు ధ్వంసం చేశారు అని తెలిపారు.

## ఏపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలండర్, డైరీ ఆవిష్కరణ




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) 2024 సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ అధ్యక్షురాలు బోయ గిరిజమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి వి నాగరాజు, ఏ డి సి సి బ్యాంక్ చైర్ పర్సన్ లిఖిత, ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నర్సింహులు హాజరై క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం , అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఏపీటీఎఫ్ ముందంజలో ఉంటుందని కొనియాడారు. ఏపీటీఎఫ్ ముద్రించిన 2024 సంవత్సర క్యాలెండర్, డైరీలలో ఉపాధ్యాయులకు కావాల్సిన సమాచారం బాగుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘురాం రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, పూర్వ జిల్లా అధ్యక్షులు హనుమప్ప, వెంకటేశులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రభాకర్, సబ్ కమిటీ సభ్యులు డేనియల్, బొమ్మయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు సర్దార్ వలి, చెన్నకేశవ, బాల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జూపూడి ప్రభాకర్‌ను కలిసిన బాల రామాంజనేయులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ రావును మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు కలిశారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా వచ్చి గుంతకల్లు మీదుగా వెళ్తున్న జూపూడి ప్రభాకర్ ను వజ్రకరూరు మండల కేంద్రంలో శనివారం మాల మహానాడు ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు మహానాడు ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో పూల మాలలు వేసి సత్కరించారు. ఎస్సీ ఎస్టీ లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జూపూడి ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో మొలక నరసింహులు, బద్రీనాథ్, సున్నపురాళ్ల రాముడు, వడ్డే చిన్న శీన, శర్మాస్ వలి, షేక్షావలి, నరసింహులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

### – జనసేన జిల్లా ఉపాధ్యక్షులు కుంటిమద్ది జయరాం రెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సుయాత్ర పేరిట మరొక మారు నగర ప్రజల్ని మోసం చేసి వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీ మాయ మాటలు చెప్పి అనంతపురం నియోజకవర్గంలో గెలవాలనే దురుద్దేశంతో అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రాం రెడ్డి నగర అభివృద్ధి గురించి పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు అనంతనగరంలో యార్డ్ నగరం నుంచి తరలిస్తామని,అండర్ డ్రైనేజీ సిస్టం పై ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.నగర అభివృద్ధికి రూ. 800 కోట్లు ఖర్చు పెట్టామని చెబుతున్నారని, నగరంలో ఎక్కడ ఏం అభివృద్ధి జరిగిందో చెప్పగలరా? అని ప్రశ్నించారు.నగర కౌన్సిల్ మీటింగులో కార్పొరేటర్లు బహిరంగంగా అవినీతి జరిగిందని, విచారణ చేయాలని నగర మేయర్ ని డిమాండ్ చేసిందని వాస్తవం కాదా? ప్రశ్నించారు. అనంత నగరభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని ఆయన నిలదీశారు.

## ఎస్టియు డైరీ, ఆవిష్కరణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్ టి యు 2024 సంవత్సరం క్యాలెండర్, డైరీ, జీవోలతో కూడిన పుస్తకం, స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అనంతపురం సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు, నారాయణస్వామి, మల్లికార్జున ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలపై నిరంతర పోరాటాన్ని సాగించి అనేక విజయాలు సాధించిందని, గతంలో డిఏలు,పిఆర్సీలు సాధించడం, అప్రెంటిస్ విధానం రద్దు, నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, ఇంటి అద్దె పెంపుదల అనేక సౌలభ్యాల సాధనలో ఎస్ టి యు అగ్ర భాగాన పోరాడిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షుడు జి సూర్యుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రమణారెడ్డి ,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ,రాష్ట్ర కౌన్సిలర్స్ రామాంజనేయులు శివయ్య చారి, కృష్ణమోహన్,పణి భూషణ్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్,నాగభూషణ,సురేష్, తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా ప్రజలకు 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు

### – జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారులు మిగితా రహదారులు, పబ్లిక్ స్థలాలలో వేడుకలు అనుమతించబడవు... టపాసులు కాల్చడ నిషేధం అని జిల్లా ఎస్పీ కే కే ఎన్ అన్బురాజన్ తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపరాదు. విచక్షణ రహితంగా, స్పీడ్ గా బైక్, కారు, ఇతర వాహనాలు నడిపి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దు. అలాంటి రైడర్స్ పై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం దుకాణాలను మరియు రెస్టారెంట్లు బార్ లను నిర్ణీత సమయంలో మూసివేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా అనంతపురంలో భారీ ఎత్తున పోలీసు బందోబస్తు చేపట్టనున్నారు అని అన్నారు. రోడ్లపై యువత మద్యం సేవిస్తూ, వీధుల్లో నడుస్తూ, బైక్స్ పై తిరుగుతూ ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడడం, కామెంట్ చేయరాదు. ముఖ్యంగా మహిళలు / బాలికలపై కామెంట్ / టీజింగ్ లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నామన్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. స్నేహపూర్వక వాతావరణం లో సన్నిహితులతో మరియు కుటుంబ సభ్యుల తో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచన చేశారు. నిబంధనలకు లోబడి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి. 31 వ తేదీ రాత్రి నుండీ ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నామన్నారు. ఎక్కువ శబ్దాలు వచ్చే డీజే సౌండ్ సిస్టం వంటివి ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. డ్రంకన్ డ్రైవ్ పై పక్కాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ద్విచ్రవాహనాల సైలెన్సర్ లు తీసేసి, విన్యాసాలు చేస్తూ అధిక శబ్దాలు చేస్తే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు. తల్లిదండ్రులు నూతన సంవత్సరం సందర్భంగా పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజా శాంతికి విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరుతున్నాము అని తెలిపారు.
జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం నూతన సంవత్సర వేడుకలు అర్ధరాత్రి 01:00 గంటలోపే ముగించాలి. ఆ తర్వాత ఏ విధమైనటువంటి వేడుకలు అనుమతించబడవు అని తెలియజేశారు. క్రొత్త సంవత్సర వేడుకలు ఎవరి జీవితాల్లో, కుటుంబాల్లో విషాదం మిగల్చరాదు అని తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పటిలాగే అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అంతటా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుంది. సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ల వద్ద నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించరాదు అని తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ నిర్వహణ కోసం సన్నద్ధంగా ఉండాలి

### – వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ కేతన్ గార్గ్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**
జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండవ దశ నిర్వహణ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సివిల్ సప్లయిస్, అంగన్వాడీ కేంద్రాలు, జగనన్న ఆరోగ్య సురక్ష, తదితర అంశాలపై డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, ఐసిడిఎస్ పిడి, డిఎస్ఓ, డిఎల్డివోలు, ఎంపీడీవోలు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో జనవరి ఒకటో తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించడం జరుగుతుందని, 2వ తేదీ గ్రామీణ ప్రాంతాల్లో, 3వ తేదీ పట్టణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం మొదలవుతుందన్నారు. జిల్లాలోని 31 మండలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం రోజుల్లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి బుధవారం క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపుల్లో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు, ఒక పిహెచ్సి డాక్టర్, కంటి విభాగం చూసే అధికారి ఉంటారని, కంటి పరీక్షలను క్యాంపుల్లో నిర్వహించడం జరుగుతుందని, క్యాంపుల్లో ఎవరికైనా రెఫరెన్స్ అవసరమైతే ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు, ప్రభుత్వాసుపత్రులకు రెఫర్ చేయడం చేయాలన్నారు. ఆరు నెలలపాటు ఈ కార్యక్రమం ఉంటుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రతివారం కూడా ఈ క్యాంపులను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్సను 25 లక్షల వరకు పెంచడం జరగగా ఆరోగ్యశ్రీ బ్రోచర్ ను, నెట్వర్క్ ఆసుపత్రుల గురించి ఇం టింటికి అవగాహన కల్పించి ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్లోడ్ చేయించాలన్నారు. క్యాంపులను నిర్వహించే 15 రోజులు, 3 రోజుల ముందు క్యాంపుల గురించి అందరికి తెలపాలన్నారు. వాలంటీర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త, సి హెచ్ ఓ ఆధ్వర్యంలో అవగాహన కల్పించాలని, జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కార్యక్రమంపై అన్ని విధాల ముందుగానే సన్నద్ధంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్, తదితరులను ఆదేశించారు. నియమించిన ఇంచార్జ్ అధికారులు ఖచ్చితంగా అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించి రైస్, పాలు, ఆయిల్, తదితర స్టాక్ ను తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా ఆహారాన్ని పంపిణీ జరిగేలా చూడాలన్నారు. వచ్చే నెల 5వతేదీన స్టాక్ ను తప్పనిసరిగా తీసుకోవాలని, చిన్నారులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర రావు, జిల్లా ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిఐఓ యుగంధర్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎస్ఓ శోభారాణి, డిఎల్డివోలు, ఎంపీడీవోలు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కేతిరెడ్డి గెలుపు కోసం శక్తి మేరకు పనిచేస్తా - అడ్వకేట్ శ్రీనివాసులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** గత కొంతకాలంగా టిడిపి రాష్ట్ర సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా విధులు నిర్వహించిన శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో శనివారం వైసీపీ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైఎస్ఆర్సిపి లోకి పార్టీ కండువా తో ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ జెసి బ్రదర్స్ కు తన న్యాయసేవలు అందించినట్లు తెలిపారు. గత కొంతకాలంగా టిడిపి నాయకులు అభివృద్ధికి అడ్డుపడడం, వైసీపీ నాయకుల మీద తప్పుడు కేసులు పెట్టమని చెప్పడంతో నే మనస్సాక్షిని చంపుకొని తెలుగుదేశం పార్టీ వీడి వైసీపీ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు తనకంటూ విలువ లేకుండా మాట్లాడుతారని, వైసిపి నాయకులు మాత్రం మంచి మర్యాదలతో మాట్లాడిస్తారని తెలిపారు. ఇప్పటినుంచి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తోనే ఉంటానని తన సాయి శక్తులతో సేవలందిస్తానని' తెలిపారు. ఎటువంటి బెదిరింపులకు పాల్పడి వైసీపీ పార్టీలో చేరలేదని తన ఇష్టపూర్వకంగా పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.

**గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే కేతిరెడ్డి**
ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసులు పార్టీలో చేరడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. అమృత స్కీం కింద 63 కోట్ల రూపాయలు నిధులు తీసుకొస్తే కౌన్సిల్లో ఆమోదం తెలపలేదని అన్నారు. ఈయన పట్టణాభివృద్ధిపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పట్టణంలో సొంత నిధులతో డ్రైనేజీ పనులు చేస్తున్నానని ఈ పనులను చైర్మన్ టిడిపి కౌన్సిలర్లు పరిశీలిస్తూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సొంత డబ్బులు ఇచ్చింది పనులు నిర్వహిస్తుంటే నాణ్యత పరిశీలన చేయడం వీరికే చెల్లిందన్నారు. మా పార్టీ జెండాలను మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తొలగించాలనడం సిగ్గుచేటని రాజకీయా లలో గెలుపో టములు సమానంగా స్వీకరించాలని అన్నారు. ఓటమిని జీర్ణించుకోలేక బట్టలు ఊడదీసుకుని బజారులలో పడితే ప్రజలలో సానుభూతి రాదని అన్నారు.



## కుప్పంలో చంద్రన్నకు

# నీరాజనం



















